"No suit, prosecution or other legal proceedings shall lie against any officer for anything which has done or intended to be done in good faith in pursuance of this Act or the rules."

అది గుడ్ ఫెయిత్‌లో జరిగిందా లేదా అని ఎవరైతే డిస్‌ప్యూట్ చేస్తాడో అతడు కోర్టు ఆఫ్ లాలో పెట్టుకోవాలి. అంతవరకు స్యూట్ వేయటానికి వీలు లేదు. అతడు ఎన్ని అక్రమాలు చేసినా ఎన్ని అపరాధాలు చేసినా అతనికి అన్ని విధాల రక్షణ ఇవ్వటం జరుగుతున్నది. కోర్టులోకూడ గుడ్ ఫెయిత్‌లో జరిగిందా లేదా అని డిస్‌ప్యూట్ చేయటానికి ఎంత కాస్ట్ పడుతుందో ఆలోచించండి. సర్వాధికారాలూ ఒక యిరిగేషన్ ఆఫీసర్, ఒక తహసిల్దారు, ఒక అసిస్టెంట్ ఇంజనీరుకు ఇస్తున్నాడు. ఆర్.డి.వో. కు ఇవ్వటానికికూడా ప్రభుత్వం అంగీకరించటంలేదు. తహసిల్దారుచేసే వాటన్నిటికి రక్షణలు కల్గించటం—అన్ని చట్టాలలోనూ ఈ ప్రొవిజన్‌ను ఇమిటేట్ చేసుకొనే పద్ధతి జరుగుతున్నది. దీనివల్ల ఉపయోగంలేదు. దీని ఉపయోగం వేరేవిధంగా వుంటుంది. అందువల్ల ఈ క్లాజు డిలీట్ చేస్తే బాగుంటుంది. ఒక ఉదాహరణ చెబుతాను. ఒక తహసిల్దారు రెండు పళుపుల్లను జప్తుచేశాడు. వాటిని ఆ గ్రామంలోనే వుంచాలని రెవెన్యూ బోర్డునుండి ఇన్‌స్ట్రక్షన్ వెళ్ళినా అతని దగ్గరే ఉండాలని ఇన్‌స్ట్రక్షన్స్‌లోవున్నా, దానికి విరుద్ధంగా అయనచేయటం జరిగింది. అది మంత్రిగారి దృష్టికి తీసుకు వచ్చాము. అలాంటి వారికి ఇలాంటి సేఫ్‌గార్డ్ పెట్టడం మంచిదికాదు కనుక దీనిని డిలీట్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:—నేను ప్రత్యేకంగా చెప్పవలసింది ఏమీలేదు. Officers are meant only to safeguard the rights of the public and within the provisions of the Act, they should act. అందువల్ల ఏదో చేస్తారని భయపడవలసిన అవసరం లేదు. That is only an enabling provision. అంతేకాని వేరే ఏమీలేదు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:—ఈ సెక్షన్ అక్కరలేకుండానే గుడ్ ఫెయిత్‌లో చేస్తే కేసు వుండదు. మరి ఈ సెక్షన్ ఎందుకు ?

(శ్రీ ఎ. రామచంద్రారెడ్డి :—గుడ్ ఫెయిత్‌లోనే చేస్తారు. Whatever action is taken it is taken in good faith.

(శ్రీ తెన్నేటి విశ్వనాధం :—వెంకటేశ్వరరావుగారు చెప్పినట్లు అలవాటు అయినది కాబట్టి తీసుకువచ్చి చెడుతున్నారుకాని గుడ్ ఫెయిత్‌తో పనిచేస్తేస్యూట్ వుండదు. ఒకవేళ వేస్తే వాడికి ఖర్చులుకూడ తగులుకొంటాయి. ఏ లాయరూ ఎడ్వైజ్ చేయడు.

(శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :—Harras చేయదలచుకొంటే చేయవచ్చు. ప్రొటెక్షన్ వుండకపోతే ఎలా ?

(శ్రీ తెన్నేటి విశ్వనాధం :—ప్రొటెక్షన్ వుంటుంది. When an Officer functions under the provisions of this Act. he has got allways protection. స్పెషల్‌గా ప్రొవయటం ఎందుకు ? How does it prevent.

(శ్రీ ఎ. రామచంద్రారెడ్డి :—అది usual provision, కొత్తగా వచ్చినదికాదు. That safeguard must be there.

(శ్రీ బి. నాగిరెడ్డి :—వెంకటేశ్వరరావుగారుకూడా చెప్పింది అది యూజువల్ ప్రొవిజన్. ప్రతి చట్టంలో వస్తున్నదే, బ్రిటీష్‌వారు నేర్పి పోయారు అని.

(శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :—దానికొరకు అంత భయం ఎందుకు ?

(శ్రీ తెన్నేటి విశ్వనాధం :—ఎవరికైతే గ్రీవెన్స్‌వుంటుందో వాకివుంటుంది. He must be given the right to approach a Court, and whether the Court decides in his favour or not, and whether he is able to substantiate his case or not, is another matter. వారు కోర్టుకు వెళ్ళకుండా చేస్తున్నారు.

(శ్రీ ఇ. అయ్యపురెడ్డి (మిడ్తూర్) :—కోర్టుకు వెళ్ళకుండా దీనిలో నిరోధం ఏమీలేదు, బాడ్ ఫెయిత్ వున్నప్పుడు వెడతాడు. బుజువు అయితే డామేజస్ ఇవ్వవలసి వస్తుంది. గుడ్‌ఫెయిత్ ఉన్నప్పుడు—with or without this particular provision he is protected.

సాంప్రదాయంగా ప్రతియాక్టులోనూ వస్తున్నది. మన కావ్యాలలో (శ్రీ శ్రీ శ్రీ మొదలు చివర ఫలానా ఫలానా వారి ప్రణీతం అని వున్నట్లుగా ఇది

యాక్టులో వుండటం సాంప్రదాయం అయినది. If this is not enunciated in that principle, the principle which is inherent in law is there.

Mr. Deputy Speaker:— We have agreed in other Bills.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అదివున్నా, లేకపోయినా అతనికి ప్రొటెక్షన్ వుందని చెబుతున్నాను.

శ్రీ జి. అయ్యపురెడ్డి :—విశ్వనాధంగారు చెప్పినదానితో నేను ఏకీభవిస్తున్నాను.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు :—మంత్రిగారికి ఇప్పుడు అనుమానం లేదనుకొంటాను. ఈ క్లాజును డిలీట్ చేయటానికి ఒప్పుకొంటారనుకొంటాను.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :—లేదండి. అ క్లాజు ఉండాలి.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు :—ఈ మధ్య సుప్రింకోర్టు జడ్జిమెంటు ఒకటి వచ్చింది, అయ్యపురెడ్డిగారికి తెలుసు. ఆఫీసరును గవర్నమెంటును కలిపి స్యూటు వేసినప్పుడు గవర్నమెంటుది బాధ్యతకాదు. ఆఫీసర్ బాధ్యుడు అవుతాడని వచ్చింది, ఇప్పుడు ఈ క్లాజు ఉండటంవల్ల రెండుసెలల నోటిసు ఇవ్వనిసరిగా గవర్నమెంటుకుఇచ్చి ప్రొసీడ్ కావటానికి అవకాశం ఉంటుంది. ఆ సుప్రింకోర్టు లేటెస్ట్ జడ్జిమెంటు అయ్యపురెడ్డిగారికి తెలుసు. కనుక ఇది అనవసరం. ఆ సాంప్రదాయాన్ని వదులుకొందాము.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :—సాంప్రదాయం ఉండ నివ్వండి.

శ్రీ టి. నాగిరెడ్డి :—ప్రతి సాంప్రదాయం ఉండి తీరాలని ఏమి ఉంది. చెడ్డ వైతే వదులుకోవచ్చు సామ్రాజ్యవాదులు పెట్టిపోయినవి ఎందుకు, వారి మాక్కూలకోసం పెట్టుకొన్నారు.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :—మంచి సాంప్రదాయం ఉండాలి.

శ్రీ టి. నాగిరెడ్డి :—మంచివి అయితే ఉండాలి, కాని అనవసరంవి ఎందుకు?

Mr. Deputy Speaker:— Now the question is:

'Delete Clause 14'.

The amendment was declared negatived.

Sri T. Nagi Reddy:— Sir, I demand a Division.

The House then divided. Ayes. 44 Noes. 98.

The amendment was negatived.

Mr. Deputy Sdeaker:— The question is:

Clause 14 do stand part of the Bill.

The Motion was adopted.

Clause 14 was added to the Bill.

Clause 15.

Sri A. Venkateswara Rao:— Sir, I beg to move:

"Delete clause 48."

Mr. Deputy Speaker:— Amendment moved.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు:—అధ్యక్షా, దీనిపైనా మంత్రిగారు ఆలోచించాలని మనవి చేస్తున్నాను. It not only affects the Andhra area. Of course, we don't know what are the provisions there in the Andhra area. As far as Telengana is concerned ఇది చాలా ముఖ్యమైనటువంటి provision. The provisions of this Act shall have effecs notwithstanding anything inconsistent there with in any other law, custom, usage or agreement for the time being in force or any decree or order of a court, Tribunal or other authority. ఇదివరకు irrigation Act ద్వారా కానివ్వండి, employment Act ద్వారా కానివ్వండి, కోర్టు డిక్రీల ద్వారా కానివ్వండి, ట్రిబ్యునల్స్ యొక్క ఆర్డర్సు ద్వారా కానివ్వండి, రైతులు సంపాదించుకున్న హక్కులన్నిటిని ఒక్క ఈ చట్టం ద్వారా తీసివేస్తున్నారు ఈ చర్చల సందర్భంలో అయ్యపురెడ్డిగారు ఒక విషయం చెప్పారు. ఒక ఉదాహరణ చెప్పారు. ఆ case యొక్క సందర్భం

ఏమిటో, పరిస్థితులు ఏమిటో తెలియవు. ఇదివరకు సంపాదించుకున్న హక్కులను ప్రభుత్వం కాపాడుతున్నదికాని, హరించడంలేదు, కాని ఈ clause ద్వారా హక్కులను కనీసం custom ద్వారా వచ్చినటువంటి హక్కులను అయినా ఉంచకుండా తీసివేస్తున్నారు. ఏన్నో ఖర్చులు, litigation ఖర్చులు భరించి రైతులు సంపాదించుకున్న హక్కులనుకూడ హరిస్తున్నారు. ఈ చట్టం వచ్చిన తరువాత ఈ provisions ను అమలు చేయవచ్చునుగాని, ఇదివరకు ఉన్నవాటినితీసివేయడం మంచిదికాదు దీనిని ప్రత్యేకంగా ఆలోచించాలి, ఐది constitution కు విరుద్ధమేమోకూడ గమనించ గోరుతాను.

శ్రీ తెన్నేటి విశ్వనాధం :-అధ్యక్షా, ఇదిచాలా పొరపాటైన క్లాజు. భాషలోకాదు, భాష సరిచేసుకోవచ్చు. అసలు భావం చాల పొరపాటైనది. Notwithstanding any Law, usage, Custom, contract decree ఈమోస్తరుగా రాస్తేమంచిదా. Law Minister గారుఇది చూచారోలేదో తెలియదు ఇది complete గా jurispredence కంతకూ వ్యతిరేకమైనటువంటిది. దీనికి అవసరం ఉన్నదా ? ఒకచోట పోలవరం తాలూకాలో ఒక estate ఉన్నది. ఆ estate లో ఒక contract ఉంది. గవర్నమెంటుకున్ను estate holder కున్ను half and half ఖర్చులు భరించాలని. ఇప్పుడు ఆదికూడ పోతుంది. ఇదివరకు agreement ప్రకారంగా వెళ్ళనివ్వండి. Liability వాడిమీద ఉన్నదనుకోండి. అప్పుడు liability Government undertake చేస్తారా ? Planning Commission directive మీద మనం చేస్తున్నాము. పాత laws తో సంబంధంలేదు అంటున్నారు. అయితే ఈ law తో మాత్రం ఎందుకు సంబంధం ఉండాలి. లేపు ఇంకో law చేస్తారు. ఈ మోస్తరుగా చేస్తే ఏమి బాగుంటుంది, ఏదైనా ఒక stability ఉండాలి. Received nations ఉండాలి. Received ideas ను గుర్తించాలి. From the commencement of the Act ఈ provision ను అమలుచేయాలి. ఈ చట్టం వచ్చిన తరువాత రైతులేకొన్ని పనులుచేయాలి అన్నాము. బాగానే ఉంది. అయితే ఇదివరకు ఉన్న decrees ను contracts ను రద్దుచేయ వలసిన అవసరం ఏమివచ్చింది. ఏ విధంగా లాభిస్తుంది కనుక Law of contracts, Central Act దానిని రద్దు చేస్తామనడం సరియైనదికాదు. ఏదైనా ఇబ్బందులుంటే వాటిని తొలగించుకోటానికి ప్రయత్నించుకోవచ్చు. ఇది property కి సంబంధించినది. వీటితో సంబంధం ఉన్నవాళ్ళు చాలమంది వున్నవాళ్ళు ఉంటారు. అటువంటివాళ్ళకు ఏదైనా హక్కుఉంటే అది ఎందుకు తీసివేయాలి. Commencement నుంచి వాళ్ళమీద రుద్దివేయాలి. ఇదివరకు

వారికి సంక్రమించిన హక్కులను రద్దుచయవక్కరలేదు. ఇప్పుడులేవైనా ఉంటే వాటికి సంబంధించిన కేసులేమైనా చేతిలో ఉన్నాయా? పాత డిక్రీలు తీసివేయక పోతే మనకు progress అవదు. నాగార్జునసాగర్ ప్రాజక్టు డెవలప్ కాదు. ఏలేరు క్రింద ఈ మోస్తరుగా ఉంది. గోదావరి క్రింద ఈ ఇబ్బందిఉంది, ఏదైనా పెద్ద చెరువుక్రింద ఈ విధంగాఉంది. వాటిని తొలగించడానికి ఈ విధంగా కోర్టు డిక్రీలు రద్దుచేస్తామంటే అర్థం చేసుకుంటాము. అటువంటివి ఏమీలేకుండా ఈ విధంగా రాయడమంటే సులభంగా తెగగొట్టటానికి రాసినట్లు అవుతుంది. గవర్నమెంటుకు ఇబ్బంది అయ్యేటటువంటి cases ఏమైనాఉంటే చెప్పండి.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి ;-ఇది సాధారణంగా ఉండే clause.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు ;--భూదాన్ శాసనం, tenancy Act, మనం pass చేసుకున్నాము. ఏ చట్టం మీరు తీసుకోండి; Provided that such repeal shall not affect the previous operation of the schedules, any right, title, obligation, liability already acquired, accrued incurred thereunder. ఈ రకంగా ప్రతి చట్టంలో మనం provide చేసుకొంటున్నాము.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి ;—ఇటువంటిది సాధారణంగా ప్రతి act లో పెట్టుకుంటున్నాము. working లోను ఎప్పుడైనా ఏదైనా difficulties వస్తే అప్పుడు దీనిని వర్తింపచేసుకోవచ్చు. తెలంగాణా విషయంలో integrated act తీసుకొని రావడానికి ఆలోచన చేస్తున్నాము. ఉభయ ప్రాంతాలలో ఒకే act ఉండాలనే అభిప్రాయం ఉంది.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు :—ఇప్పుడు ఉన్నది తీసి పారేసి ఎప్పుడు తీసుకు వస్తారండి ?

శ్రీ తెన్నేటి విశ్వనాధం ;-Immediate గా నా దగ్గర ఏమీలేవు, future contengencies కు provide చేసినామని చెబుతున్నారు, ఏదైనా ఒక difficulty ఉన్నట్లయితే దానిని remove చేసుకోడానికి law చేసుకుంటాము, అటువంటిదేమీ లేదు ఇప్పుడు.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:—అధ్యక్ష, ఇది enabling provision,

శ్రీ తెన్నేటి విశ్వనాధం:—అవసరం లేనిదే మనం Law pass చేసుకొని వట్లయితే అది పెచ్చు ఇబ్బందులు కలిగిస్తుంది. ఆ మో స్తరుగా క్రింద చేయ కూడదు. ఇప్పుడు నా దృష్టిలో లేవు, ఇకముందు వస్తే రావచ్చు అంటేబాగా ఊడదు.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:—రాదు, వచ్చేటటువంటిది లేదని మనవి చేయ లేదు. ఇది Contingeneiesను meet కావడానికి అవసరమైన enabling provision.

శ్రీ వి. రాజగోపాలనాయుడు:—అధ్యక్ష. ఇందులో Constitutionaldifficalties కూడ ఇందులో ఉన్నాయి. ఇదివరకు Contrary ఉన్నట్లయితేదానిని repealచేసే అధికారం ఈప్రభుత్వానికి ఉందో central Governmentలో contract చేసుకున్నట్లయితే Bhudan Actలో Secsion 31లో ఉన్నది చూడండి. దానిని ఇక్కడ subolitute చేస్తే సరిపోతుందని మనవి చేస్తున్నాను. మనకు ఉండే difficulties అన్నీపోతాయి. Provided that such repeal shall not affect the previous operation of the schedule, right, title, obligation, liability.

Sri E. Ayyapu Reddy:-Sir, in my humble opinion, without this provision in the Act, the Act will be a dead letter for the simple reason that we will be providing new irrigation alignments for every block of 100 acres. If previously there had been certain easementary rights regarding the flow of water from one field to the other, after this Act comes into force and after a new exten or new ayacut is added, it will be necessary to re-algin the irrigation channels, that is to say, the existing rights certainly will be affected. Yesterday, Sri Tenneti Viswanatham was referring to a case under the KC canal. Now he was saying water belonged to Government and every ryot had got a right to take the water. If so, I do not know how in that case the right of a landowner has been affected. Water belongs to the Government. All right, but the land belongs to the individual ryot and the canals have so been laid in the lands of the individual ryot and that individual ryot will certainly obstruct the laying of these canals because if

previously the flow has been from one portion to the other and if it is going to be affected by a new irrigation channel which has to be dug out by the Irrigation Officer so that it may cater to the needs of the whole block certainly the existing rights will be affected. The very purpose of the Act is to see that equitable distribution of water is made out for the whole block. The vested interests which are now in the 100 acres will certainly oppose the new alignment of the water. That is why, if this provision is not there, certainly it will make the whole Act a dead letter. Therefore, the provision is essential, Sir.

Sri Tenneti Viswanatham:—I am sorry he has misunderstood. I do not think this has gone to the Law Commission. I do not know whether this went to the scrutiny of the Law Commission or whether my friend has given much thought to it. What I said is even today, I will repeat, the right of distribution vests in the Government. The Government can make one alignment today and after some time can make.—

Sri N. Ramachandra Reddy:—You are quoting customs and other things.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:—ఇందులో ఇక్కడ ముఖ్యమైనవి మూడు చెప్పుతున్నారు. Law to the Contrary అన్నారు ఇందులోనే, Contract decree ముఖ్యమైనటువంటివి.

The right of distribution has always vested in the Government before this Act or after the Act. Therefore, nobody can claim today you are making your alignment and in the interests of better or wider distribution you can make an alternative arrangement. All that the ryot is entited to is undiminished supply of water and the Government is bound to provide for that and that is all. This Act will never become a dead letter for want of this section. If the life of the entire Act is dependent upon this particular section, let them have

it; let them cancel the other provisions. What is the meaning of saying it will become a dead letter ? Then there are contracts. What is the point of wiping all contracts and decrees? I can not understand it. It won't become a dead letter. This will be come wrong jurisprudence. We should not give our vote to this kind of thing.

(శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:—ఇప్పుడు వెంకటేశ్వరరావుగారు వివరంగా quote చేశారు. భూదానబిల్లు, 32 వ Section కూడ తాము దయచేసి చూస్తే బాగుంటుంది.

The provisions of this Act shall have effect notwithstanding anything inconsistent therewith in any other law, custom, usage, or agreement for the time being in force. అని అందులో కూడా ఉన్నవి.

(శ్రీ ఎ. వెంకటేశ్వరరావు:—దానికి law లేదు భూదాన బిల్లుకు law లేదు

(శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:—కాదంటే, ఇప్పుడు కొత్తగా చేసుకొంటున్నాము. ఇదివరకు Bhoodan Act, గాని, Rules గాని మనదేశంలో మాత్రం లేదు, మన రాష్ట్రంలో లేనేలేదు, కనక ఇప్పుడు కొత్తగా వస్తున్నటువంటి సమాచారం లేదు, ఇదివరకు కొన్ని Acts కూడా ఉన్నాయి. దానికి దీనికి conflict తీసుకువచ్చి పెడితే మనకేమి వస్తుంది? కనుక ఆ conflict avoid చేయడానికి, ఆ contingence avoid చేయడానికి.

(శ్రీ ఎ. వెంకటేశ్వరరావు:— No, no that is an important Bill, అధ్యక్షా, అసలు ఆంధ్రప్రాంతానికి సంబంధించింది కాదు ఇది తెలంగాణా ప్రాంతానికి సంబంధించిందని మనవి చేస్తున్నాను. ఆంధ్రప్రాంతంలో ఎట్లా ఉన్నదో నాకు తెలియదు.

(శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:—తెలంగాణా కానివ్వండి, అందులో ఏమీ భేదము లేదు.

(శ్రీ ఎ. వెంకటేశ్వరరావు.—ఇంకొక vianeedia suggest చేస్తున్నాను, ఆ via media ఏమిటంటే మీరు repealing provision కూడా ఇందులో పెట్టారు, ఇక్కడ చూడండి, clause 17, repealing probision పెట్టారు,

The provisions of section 13 to 18 (both inclusive) of the Andhra Pradesh (Telangana area) Irrigation Act, 1357 F are hereby repealed. అని అన్నారు. అక్కడమీరు ఈ Clause పెట్టండి. "all the right that are accrued, acquired ...ఏమి ఉన్నప్పటికి, They will be safeguarded" అని పెట్టండి అక్కడ as provided in the Bhoodan Act. అడంతా ఏమీ లేకుండా మీరు ఈ రకంగా అది పెట్టుకోవడం అంటే, Central Act, ఒకటి ఉంటుంది, contract, దానికింద ఒక decree దొరుకుతుంది. Central Act, ను repeal చేసే అధికారము మనకు ఉన్నదా?

Sri Ramachandra Rao Deshpande (Kovur):—Mr. Speaker, Sir, in this connection, I have to state unless the whole law is a matter of procedural law, the vested rights cannot be intervened and they cannot be over-ridden in this manner. Therefore, what I feel is, there can be no section like this having an over-riding effect unless the whole law itself is procedural law. Therefore, vested rights which have already accrued and all the rights, customs, decree, etc., cannot be over-ridden in this manner and it is even against the very principles of leigslation also.

Sri E. Ayyapu Reddy:—Sir, A has already obtained a decree against B in a particular block that he shall not take water through his channel. Supposing, tomorrow Irrigation Officer finds that it is necessary to take water through the field of A, what can he do? There is a decree of the court. A can prevent B from taking water through his field but the Irrigation Officer finds it necessary to take the water through his field. Therefore, all these difficulties will arise. That is why, the clause is absolutely essential. I do not know who will be affected by the present clause.

Sri Tenneti Viswanatham:—There seems to be total confusion in this matter. The right of distribution entirely vests in the Government. No man can file a suit and get a decree against another man and get this because if you look.

Sri E. Ayyapu Reddy:— Supposing he has already obtained a decree.

Sri Tenneti Viswanatham:—He could never have. You are imagining a case which will never happen, because it is the Government water. Government have a right of distribution and whenever they have got to change the alignment they have got a right to do it; they can give notice, hear objections and do what is envisaged in this. Therefore, there cannot be a decree against a right; it is not poisible under the ryotwari system or particularly under the KC system. That case is imaginery. The facts of the law do not apply. Government have got the perfect right and even if there is custom all that the man is entitled to by the custom is his accustomed supply, that his field shall get the water, by whatever method it may be. His right is for the water, and not for the alignment. Alignment is a right of the Government. You can look to any standing orders of the Board of Revenue. Government have always claimed it. The Public Works Dept. has always claimed it. Whenever there is any dispute between the ryots, all these applications go to these officers; they settle these matters and give the proper alignment. There cannot be a suit by one pattadar as against another unless it may be an act of mischief. But it is a question of distribution, quantitative distribution, the time of distribution and realignment : the Government has a right and he approaches the Government. There is no question of decree and that is why even if there is usage and all that, by the realignment or the creation of this block, you cannot wipe out what he was accustomed to get. That is all what it

means. All that is said is, if I am entitled for water for 5 acres, I am entitled to it and you cannot wipe it out. All that I say is, do not wipe it out. You make your own alignment to suit the 100 acres block; there is no harm in it.

Sri E. Ayyapu Reddy:—I am sorry that the hon. member thinks that I am speaking on imaginary cases, There is no necessity for me to speak on imaginary cases. I am appearing before the court every day. If the hon. member wants, I have got on my file now at least half a dozen cases of this type. I am putting a simple question: in every enactment where already certain rights have become vested in individuals and a public right and by a public enactment we want to over-ride those provisions, such a provision has to be incorporated in the Act. There are a number of cases. The right of distribution of water by the Government is not equivalent to an individual having easementary rights over others. Easementary rights cannot be acquired or extinguished by the simple fact that the Government has got a right to distribute water or a right over the water.

Sri Tenneti Viswanatham:—This is Government water. Government have got every right. I tell you it is still an imaginary case. If the cases are brought, I can tell him how they can be distinguished from this.

Sri R. Dasaratha Rami Reddy:—In this matter, I would like to make one submission.

Sri Ayyapu Reddy has stated that if an individual has obtained a decree of a court prohibiting another person from taking water from his channel, that right cannot be taken away. I do agree with him that such a right, if it has been secured from a court of law, cannot be infringed by any other.

But the point for consideration is : when that decree has been obtained, that channel is a private channel of a private

individual, and, therefore, to interfere with the right of a private channel which is exclusively his is a matter which he has secured in a court of law and he is entitled to. But under the provisions of this Act, what we propose to do hereafter is that, so far as field channels are concerned, they will not be private or individual channels. The attempt of this Act is to secure a channel for a plot, Therefore, when such alignment is made, it is a contribution made by all the landowners; it is a contribution under law; and, therefore, every individual is entitled as of right to the water flowing in the channel. The question of the prerogative right of the Government in regard to tne distribution of water does not arise here. Government does not under take to lead water to every field: they allow water at certain works; and, it is the right of the ayacutdar to make his own arrangement to receive water to his lands. That is an entirely distinct right altogether which is secured for the Government. The purpose of this Act is: instead of the Government having only main channels and allowing the landowners to fight amongst themselves in regard to the regular distribution of water to their individual lands, the provision now is under a law whereunder we are compelling a block of landowners to have a better convenience for the common. benefit. So far as these things are concerned, when a land is acquired it becomes public property; thereafter, it becomes Government property. Whether the contribution is made by the individual or not, those channels will be Government property and the distribution of water will be with the Government.

But inspite of this, it may not be, even under this procedure, that every field or every landowner can get directly water from his channel. Even then, there have to be certain rights which exist previously for getting water to the land by surplus flow. Those are natural rights; those rights, if they are taken away, certainly this Act will infringe with those rights; and instead of conferring a right, we will be negativing

an existing right. My submission, therefore, is that so far as these provisions are concerned, it says:

"The provisions of this Act shall have effect notwithstanding anything inconsistent..."

If there is any inconsistency, then only this will prevail So far as this Act is concerned, it is for a limited purpose: the limited purpose is to have additional channels. So far as they concerned, if there are additional channels, certainly they are an additional amenity. But the existing rights need not be taken away, because, under this Act also, we are not now guaranteeing to every individual ryot, to every holding that "we will carry water directly to your field". Even then several lands will have to get water by surplus flow or other easementary rights. Therefore, my submission is that it is not proper to have such a provision over-riding all the rights that have been secured.

Sri Ramachandra Rao Deshpande:—I will just only add a line, if I am permitted.

శ్రీ యన్. రామచంద్రారెడ్డి:—దశరథరామరెడ్డిగారు చెప్పిన విషయం contruction, maintenance, దానివరకు బాగుంది. The distribution rests, with the Government, కాని ఆ water తెచ్చి అక్కడే వదిలి పెడుతారు గాని మిగతా అన్ని fields కు supply చేయాల్సిన బాధ్యత గవర్నమెంటుకు లేదని అనడం సరైనదికాదు. The Government is expected to supply water to all the fields ఇప్పుడు existing wet fields కూడ ఉన్నవి. ఉదాహరణకు వాగార్జున సాగర్ ఏరియాలో ఇదివరకటి existing wet lands కూడ ఉండవచ్చును. కొత్తగా dry lands wet అవుతాయి. ఇదివరకు easement rights ఆవిధంగా ఉన్నప్పుడు నూతనంగా వచ్చే ఆయకట్టు కలిపి blocks చేసినప్పుడు దానికి ఏ విధమైన allotment వస్తుంది, ఏ విధంగా distribution అవుతుంది. ఇవన్నీ చూడాలి, ఇదివరకు ఉన్న rights ఆ విధంగానే ఉండాలంటే

పరిస్థితులు. There would be so many practical difficulties and it is very difficult for the distribution of water also, That is why this over-riding clause having over-all power should be there in this Act: then only, all these practical difficulties can be removed.

Sri Ramachandra Rao Deshpande:—Just I will add one line.

Mr. Deputy Speaker.—He is not going to be covined. The question is...

Sri A. Venkateswara Rao:—A kind of a provision is being made here. Nowhere, in any Act, is such a provision ever made, taking away all the rights that had been secured,

Mr. Deputy Speaker:—You have got a right to protest.

Sri A. Venkateswara Rao:—At least sometime may be given.

Mr. Deputy Speaker:—Don't you think that sufficient time is given ?

Sri A. Venkateswara Rao:—It should not be lightly brushed aside. He is referring to certain laws.

Sri A. Ramachandra Rao Deshpande:—I am constrained to say a few words because of the fact that when we are enacting a particular legislation we ought also to observe certain principles of legislation. We cannot go contrary to the principles of legislation. I am reading one of the principles laid down as guiding principles of legislation. I am reading from "The Interpretation of Statutes and General Clauses Acts" by Sri Bindra. There is a presumption against the taking away of vested rights by any fresh legislation. There is reflection upon the very attitude and the tendency of

the legislature to take away vested rights. "Now the general rule...not merely of England and Scotland, but I believe of every civilised nation, is expressed in the maxim, 'nova constitutis futuris forman imponere debet non practeritis' prima facie, any new law that is made affects future transactions, not past ones" (page 79). In view of this principle of legislation, inasmuchas we seek to take away under the provisions of the present Bill the vested rights of the owners secured under decree, custom, etc., this is against the very principle of legislation, and, therefore, it would be a bad reflection upon the legislation also. I therefore think that the whole clause may be dropped as it is.

Sri R. Dasaratha Rami Reddy:—One word by way of explanation, Sir. The hon. Minister has stated that even now Government is under an obligation to give water to every field. I am aware of the obligation of the Government But that is only to this extent that when an ayacut has been fixed under a particular channel, every land-owner is entitled to take water, and he cannot be penalised when he takes water. But that is far different from saying that Government leads water to his very field. There are so many high level lands which do not get water from the water source provided by the Government. They have no right to ask the Government to reduce the land or put any high level channel All that they can do is to sink their land to receive water. Therefore, it is entirely distinct from saying that the Government leads water to every field. If that is so, this Act will be ultra vires, unnecessary. The very objective is that the Government is not now bound to lead water to every field. The very purpose of this Act is because the Gouernment is not under such an obligation they want to impose this right on the land-owners My submission is when Government has prepared for a certain water source all the landowners are entitled as of right to get water. That does not mean that Government will make every facility for the landowner to

receive water at his land. He has to make necessary facilities to receive water. That is an obligation on the ryot himself. That obligation is now sought. Because it is not now being enforced by individual ryots, Government want to bring in a law by which they can compel landowners within a particular bloc to provide these amenities for the benefit of all of them. That is my submission.

Sri N. Ramachandra Reddy:—If such a land is in existence, certainly it will not be included in the apauct. If the water cannot flow into such land, such land will be excluded from the ayacut. There is no question of keeping that land in the ayacut itself.

Sri R. Dasaratha Rami Reddy:—I submit there are so many lands not irrigated but still for which Government is collecting wet rate. It is, because it is described as wet land, though it does not receive water and though the ryot does not cultivate the land, the obligation upon him is to pay the rovenue to the Government, unless Government changes the classificatson itself.

Sri N. Ramachandra Reddy:—If it is so, it is wrong, and the classification should be changed.

Sri R. Dasaratha Rami Reddy:—It is not wrong, it is right.

Sri P. Rajagopala Naidu:—At present, thousands of acres under project areas are like that. We shall be very glad if the classification is changed and they are converted.

Sri N. Ramachandra Reddy:—Certainly, they can apply to the Government for change of classification and certainly Government will attend to it.

Mr. Deputy Speaker:—Generally, it is not done. Wet land whether cultivated or not, whether Government is giving water or not, they are collecting tax.

Sri N. Ramachandra Reddy:—If it is wrong on the part of the cultivator that he has not cultivated, then of course the fault lies on him; if water is not supplied but it is there in the ayacut, then the Government is responsible.

శ్రీ బి వి. రాఘులు (గోపాలపురం).—అధ్యక్షా, ఈ అమెండ్ మెంట్ చాలా ముఖ్యమైనది. రైతుకు గవర్నమెంట్‌కు ఉండే ఆబ్లిగేషన్స్ ఎంతవరకు తర్వాత, వాటి నేచర్ ఏమిటి? అన్నదానిని గురించి స్పష్టమైన అభిప్రాయం ఉండాలి. ఎందుచేతనంటే యీ క్లాజు చాలా ముఖ్యమైన క్లాజు. అయ్యపురెడ్డి గారు చెప్పేది ఏమిటంటే-ఇదివరకు రైతుకు ఉన్నటువంటి ఈజ్‌మెంట్ రైట్స్‌గాని, నేచురల్ రైట్స్‌గాని ఏవైనా ఎక్వయిర్ అయిఉంటే-వాటిని ఎడ్ పర్స్‌గా ఎఫెక్ట్ చేయడంలో, యీ యాక్టువల్ల అది చెల్లదు అనే భావంవస్తే-అసలు యాక్టువల్ల ఏమీ ప్రయోజనము ఉండదని వారు చెబుతున్నారు రైట్ ఆఫ్ డిస్ట్రిబ్యూషన్ గవర్నమెంట్‌కు ఉన్నదనే వాదన విశ్వనాధంగారు చెబుతున్నారు దశరధరామరెడ్డిగారు ఊరికే సోర్స్ ఆఫ్ ఆయకట్టువరకే నీరు ఇవ్వటం; అక్కడ నుండి ఫీల్డ్‌కు తీసుకువెళ్లే హక్కు బాధ్యత ఇదంతా రైతుదే అని చెబుతున్నారు. దశరథరామిరెడ్డిగారు చెప్పినదానితో నేను ఏకీభవించలేక పోతున్నాను, ఫీల్డ్ వరకు తీసుకువెళ్లి సప్లయి చేయవలసిన బాధ్యత ఎంతవరకు ఒక సోర్స్ ఆఫ్ ఆయ కట్టుకింద రిజిష్టర్ చేసి క్లాసిఫికేషన్ ఇచ్చామో అప్పుడు గవర్నమెంట్‌పైన ఆ లయబిలిటీ ఉంది, కార్డు నేను కొనుక్కుని వ్రాసి పోస్టులో పడేస్తే, ఆ చివర ఎడ్రసీకు డెలివర్ చేయవలసిన ఆబ్లిగేషన్ ఎట్లాగైతే పోస్టల్ డిపార్ట్‌మెంట్ మీద ఉన్నదో ఆ రకంగా ఫీల్డ్‌కు వాటర్ ఇవ్వవలసినటువంటిది ఉంది. అయితే, యీ ఛానల్ అంతా ఉమ్మడి బాధ్యత. రైట్ ఆఫ్ డిస్ట్రిబ్యూషన్ అంతా గవర్న మెంట్‌ది. ప్లానింగ్ కమీషన్ చెప్పిందికదా అనే ఉద్దేశ్యముతో ఇవాళ కొత్తగా యీ యాక్టు పరికారంగా ఇది రైతే మెయిన్‌టెయిన్ చేసుకోవాలని చెబుతున్నాము ఇట్లాంటప్పుడు ఇంతవరకు ఎక్వయిర్ చేసినరైట్స్‌ను ఏ రకంగా ఎడ్వర్స్‌గా ఎఫెక్ట్ అవుతుంది? అందువల్ల బాధ్యత అవసరమా, లేదా, అన్నది మనం కన్‌సి డర్ చేయాలి. రైతునుండి రైతుకు ఈజ్‌మెంటరీరైట్స్ ఏవైనా ఉంటే, అవి

న్యూ ఎలైన్‌మెంట్‌మీద ఏవైనా ఎడ్వర్స్‌గా ఎఫెక్ట్ అయినట్లయితే యాక్టుకు ఏదైనా ఇబ్బంది వస్తుందా? యాక్టుకు మాత్రం ఏ రకమైన ఇబ్బంది రాదు. మన అయ్యపురెడ్డిగారు ఇరిగేషన్ చేసిన కేసెస్ రెండూ ఇండివిడ్యుయల్ రైతుల మధ్యన ఉన్నటువంటి డిక్రీస్. అవి కాపు మనం యాక్టులో ఆలోచించేవి. గవర్నమెంట్‌కు రైతుకు, లేక ఆయకట్టుదారులకు ఉన్నటువంటి సంబంధాలు ఏవైనాసరే ఇబ్బంది వస్తుందా అన్నది ఆలోచించాలితప్ప రైతుకు రైతుకు ఉండే నేచురల్ రైట్స్‌కుగాని ఈజ్‌మెంట్ రైట్స్‌కుగాని సంబంధించినటువంటి వ్యవహారము కాదు. అందుచేత న్యూ ఎలైన్‌మెంట్ చేసే అధికారం గవర్నమెంట్‌కు ఉంది అని విశ్వనాథంగారి వాదం అంగీకరించకతప్పదు. అందునల్ల న్యూఎలైన్‌మెంట్ వల్ల ఎఫెక్ట్ వస్తుంది అని క్లెయిమ్ చేయటానికి ఎవరికి హక్కులేదు. బహుశా యూ సెక్షన్ అవసరం లేదేమోనని నేను పూర్తిగా అనుకొంటున్నాను. అది మరొకసారి రెవిన్యూ మినిష్టర్‌గారు ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి.—బాగా ఆలోచించాము. ఇద్దరిలో తగాదా వచ్చినపుడు అటువంటిది ఏదైనా ఉత్పన్నమవుతుంది అన్నారు. అటువంటప్పుడు గవర్నమెంట్ పైనకూడ దావా వేయవచ్చును. మధ్యన గవర్నమెంట్ లాండ్ ఉన్నప్పుడు గవర్నమెంట్ పైనకూడ దావా వేసే ఒక రైట్ ఇదివరకే వచ్చింది అనుకోండి. దానిని ఇప్పుడు తీసివేయాలనుకొన్నప్పుడు యీ యిబ్బందికూడా వస్తుంది. అంతేగాక, ఇది కొత్తగా తీసుకువచ్చిందికాదు. ఇదివరకు చాలా యాక్ట్స్‌లో కూడ ఉన్నవి. మనంకూడ పాస్ చేసుకొన్నాము. The provisions of this Act shall have effect notwithstanding.....

శ్రీ తెన్నేటి విశ్వనాథం —అది అప్పుడుకూడ తప్పు అన్నాము.

Mr. Deputy Speaker :—The question is :

"Delete Clause 15".

The motion was negatived.

Sri Tenneti Viswanatham :—I press for a division, Sir.

The House divided Ayes 38 Noes 85.

The motion was negatived.

Mr. Deputy Speaker :—The question is :

"That Clause 15 do stand part of the Bill".

The motion was adopted.

Clause 15 was added to the Bill.

Clauses 16 and 17

Mr. Deputy Speaker:--There are no amendments to Clauses 16 and 17.

Sri A. Venkateswara Rao:—There is no other Act that is being replaced. It is only the Telangana Act that is being repealed. So the rights that have been acquired under that Act must be safeguarded.

(శ్రీ ఎ. వెంకటేశ్వరరావు.—అధ్యక్షా, క్లాజు 17 కు రిపీల్ చేస్తున్నప్పుడు—కనీసం ఆ చట్టం క్రింద సంపాదించుకొన్న హక్కులను అయినా రక్షించటానికి మీరు ఒక ప్రొవిజన్ చేయమని నేను మినిస్టర్ గారిని అడిగాను. తెలంగాణా ఇరిగేషన్ యాక్టు మీరు రిపీల్ చేస్తున్నారు.

తెలంగాణాయాక్టుకు సేఫ్‌గార్డ్ చేయడానికి మీరు అమెండ్‌మెంట్‌ను తీసుకువచ్చినా ఫరవాలేదు. అందుకు మీరు ప్రొవిజో పెట్టండి. పెడితే సరిపోతుంది.

(శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:—ఇప్పుడు తెలంగాణాలో కొత్తపాత్రెక్టులు కడతారు అనుకోండి. పాతవాటికి ఇబ్బంది అంటే కొంత ఉంది అనుకోండి, కొత్తగా కట్టేవాటికి ఇది చేస్తే కాన్‌ఫ్లిక్ట్ రాదా అని ?

(శ్రీ ఎ. వెంకటేశ్వరరావు.—ఇది అన్ని చెరువులకు, కుంటలకు వర్తించేబిల్లు అవునా కాదా? 809 ఎకరాల ఆయకట్టు ఉన్న చెరువుకు ఇది వర్తిస్తుందా? కాదా అక్కడ 100 ఎకరాలు, దానిలోపు చేసినటువంటి ఎల్లైన్‌మెంట్ ఉన్నచోటల్లా యీ చట్టం వస్తుందా? కాదా? ఆ విధంగా వచ్చినప్పుడు అక్కడ ఉన్న రైట్స్ ఏమి కావాలి? మీరు ప్రతిచెరువు, ప్రతి కుంటల విషయంలో కూడ యీ చట్టం క్రింద పెడతారు అన్నమాట. అందుకొరకు, తప్పనిసరిగా రిపీల్ ఉన్నప్పుడు దానికి సేవింగ్ ఉండాలి అని చెప్పేది.

శ్రీ యన్. రామచంద్రారెడ్డి – మొత్తం యాక్టు రిపీల్ కావటంలేదు: కొన్ని సెక్షన్స్‌మాత్రం రిపీల్ అవుతున్నవి.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు.—ఏ ప్రొవిజన్స్ అయితే రిపీల్ అవుతున్నాయో ఆ ప్రొవిజన్స్ క్రింద వచ్చిన హక్కులను మీరు రక్షించండి.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి.-అవి జనరల్ రూల్స్ ప్రకారంగా ప్రొటెక్ట్ చేయబడతాయి.

Deputy Speaker:-The question is:

"That Clauses 16 and 17 do stand part of the Bill".

The motion was adopted.

Clauses 16 and 17 were added to the Bill.

Clause 10

Mr. Deputy Speaker:—You want to re-open Clause 10.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :-క్లాజు 10 డిలీట్ చేయాలనిచెప్పి గౌరవసభ్యులు తీసుకువచ్చిన అమెండుమెంటును నిన్న ఒప్పుకున్నాము. దానినుండి ఏవో రైట్స్ ఇది అవుతుందని వారు చెప్పారుకనుక, దానిని తొందరగా నిన్న పాస్ చేశాము. మరల ఎగ్జామిన్ చేసిన తర్వాత అందువల్ల దాని పర్పస్ యే సర్వ్‌కాకుండా పోతుంది. అందువల్ల దానిని డిలీట్ చేస్తే బాగుంటుందని చెబుతున్నాను.

Sri A. Venkateswara Rao:- It becomes redundant.

"on or after the commencement of this Act"

"where any water course is constructed by the Government at their cost on or after the commencement of this Act, the Irrigation officer....." అని గవర్న్‌మెంటు అమెండుమెంటు వచ్చింది కదా ?

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి :-దాని పర్పస్ సర్వ్ కావటంలేదనే ఉద్దేశంతో ఇది దాంట్లో డిలీట్ చేసినంత మాత్రమున దానికి అభ్యంతరములేదు.

Clause 9 empowers the Revenue Divisional Officer to recover the cost when the water course is constructed by the Irrigation Officer and it also provides for an appeal.

Clause 10 (1) provides for construction of a water-course by Governmenment at their cost and the determination of the cost by the Irrigation Officer. కనుక దానికి, దీనికి భేదం వస్తుంది అక్కడ.

(శ్రీ ఎ. వెంకటేశ్వరరావు :—క్రింది భాగాలు డిలీట్ చేయాలి.

This Act will apply only for the construction of works that have taken place on or after the commencement of this Act. మిగతావి అవసరము.

(శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :—దానినంతా డిలీట్ చేసినదానికి భేదం రాదండి.

Sri A. Ramachandra Reddy :—I have no objection. Renumbering also will be taken up.

Sri Ramachandra Rao Deshpande :— Now the clause itself has to be deleted.

Mr. Deputy Speaker :— The question is :

"Delete Clause 10 and re-number the other clauses".

The amendment was adopted.

(శ్రీ ఎ. వెంకటేశ్వరరావు :—నేను మంత్రిగారిని కోరుతున్నాను. This Act shall come into force on such date as the Government may by notification in the Andhra Pradesh Gazette, appoint. అని ఉన్నది. అంటే previous ది కూడా మీరు వేయడానికి వీలు యిచ్చారు గదా ? It will come into force only.....". అని.

Clause 2.

Mr. Deputy Speaker:-For Clause 2, there are six amendments given notice of.

Sri A. Venkateswara Rao:— I am not moving amendments Nos. 4 and 7. I move only amendment No. 6 namely.

"In sub--clause (f) of clause 2 for the words 'Tahsildar' or an Assistant Engineer', substitute the words 'Revenue Divisional Officer or Executiue Engineer'.

Mr. Deputy Speaker:— Amendment moved.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు :—తహసీల్దార్లకు, Assistant Engineer లకు అధికారాలు యిచ్చారు, Clause 13 కు ఒక సవరణ అంగీకరించారు. District Collector కు appeal ఆ సవరణ అంగీకరించారు అప్పుడు దీనిని తాసీల్దార్లకు యిచ్చే అధికారంలేదు. Revenue Divisional Officer కు ఉండడం బాగా ఉంటుంది, ఎందుకంటే మనం చూస్తున్నాము. తహసిల్ పరిపాలనలో ఎన్ని delays జరుగుతున్నాయో. ఎంతవాళ్లు influence కు లోను అవుతున్నారో ? వీటన్నిటిదృష్ట్యా వాళ్ళకు time కూడ దొరకదు. కనుక Revenue Divisional Officer అని అంటే బాగాఉంటుంది. He will be both the First Class Magistrate as well as R.D.O. కాబట్టి ఆ amendment తప్పకుండా ఉండాలి. దానివల్ల నష్టంలేదు. ఇదివరకు appeal Collector కు యిచ్చాము.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :—తాసిల్దార్లు, అసిస్టెంట్ యింజనీర్స్ local officers గా ఉంటారు. They will be readily available అనే ఉద్దేశ్యంతో ఆ విధంగా పెట్టడం జరిగింది. Available to influence అంటే it depends. R.D.O., Division Engineer or Tahasildar.

శ్రీ బి. నాగిరెడ్డి :— దానికి appeal పెడితే వచ్చిన నష్టం ఏమిటి ? R.D.O., కు appeal అని పెడితే what would be the wrong in that. వడ్డ ఫోతకు అయినా సాధ్యం ఆవుతుందిగాదా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :—దానికి మళ్ళీ appeal ఎందుకు ? It will only delay matters. వెడితే R.D.O., ను పెట్టుకోవాలి.

శ్రీ టి నాగిరెడ్డి :—Revenue Divisional Officer ను పెట్టినా సాధారణంగా తాసిల్దారే work చేస్తూ ఉంటారు.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :—Assistant Engineer ను తీసివేసి Executive Engineer ను పెట్టమంటారా ?

శ్రీ టి. నాగిరెడ్డి :—వెడితే తాసిల్దారు, అసిస్టెంటు యింజినీరే work చేస్తూ ఉంటారు. General గా one can represent to the R.D.O , at least as a higher authority ఏదైనా జరిగినప్పుడు కనీసం—One can go and represent to the Revenue Divisional Officer, higher authority. కొంచం relief దొరుకుతుంది.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు :—తాసిల్దారు బదులు R.D.O., Assistant Engineer బదులు Executive Engineer పెట్టమనే ఈ రెండవ amendment లో చెపుతున్నది. District Collector కు యిదివరకు appeal యిచ్చారుకాబట్టి.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :—District Collector కు original authority యే పెట్టినాము. R.D.O., తీసివేసి Collector అని పెట్టినాము అనుకుంటాను.

శ్రీ ఎ వెంకటేశ్వరరావు :—తహసీల్దారును తీసివేసి R.D.O., ను పెట్టండి మంచిది

Sri N. Ramachandra Reddy:— Second appeal should not be there.

Mr. Deputy Speaker:— I shall put the amendment of Sri A. Venkateswararao to vote. The question is :

"In sub-clause (f) of clause 2 for the words 'Tahsildar or an Assis ant Engineer' substitute the words 'Revenue Divisional Officer or Executive Engineer'."

The amendment was adopted.

(శ్రీ ఎ. వెంకటేశ్వరరావు :—Consequential గా ఎక్కడెక్కడ అవసరం ఉంటున్నాయో మిగతా sections లో అవికూడ చేసుకోవలసి ఉంటుంది. కనుక అదికూడ చూచి చేయడం మంచిది

Sri N. Ramachandra Reddy:— Consequential amendments will be made, Sir, wherever necessary and wherever they occur.

Mr. Deputy Speaker:— There is an amendment given notice of by Government.

Sri N. Ramachandra Reddy:— I beg to move :

"In item (iii) of sub-clause (g) of clause 2, after the words 'well', the words 'tube wells' shall be inserted".

Mr. Deputy Speaker:— Amendment moved.

(శ్రీ ఎన్. వేమయ్య :—అధ్యక్షా, Tube wells omit అయిపోయింది, అది include చేస్తున్నారు. దొరువు wells అనివున్నాయి. ఇవికూడ omit అయినాయి. కనుక tube wells, దొరువు wells కూడ include చేయాలి.

(శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :—అవి ఏమిటో చెప్పండి.

(శ్రీ ఎన్. వేమయ్య :—దొరువు wells అని ఉన్నాయి. ముఖ్యంగా మా జిల్లాలో శ్రీహరికోట. ఆ ప్రాంతంలో దొరువు wells కూడ ఉంటున్నాయి. ఈ దొరువు wells చిన్నచిన్న గుంటలుగా, సొనలుగాకూడ నీళ్ళు వచ్చే విధంగా ఉంటాయి. అవి రైతులే చేసుకోవడంకూడ జరుగుతుంది. దొరువు wells అనేవి తమరుచూచినట్లయితే Board Standing Order లో కూడ కనబడుతుంది.

Sri N. Ramachandra Reddy:— I do not know, Sir, whether such classification exists.

Mr. Deputy Speaker:— I shall put the amendmend to vote as it is. The question is:

"In item (iii) of sub-clause (g) of clause 2, after the words 'well', the words 'tube wells' shall be inserted."

The amendment was adopted.

Mr. Deputy Speaker:— Amendments 7 and 8 are not being pressed. What about amendment No. 5?

Sri Vavilala Gopalakrisnhayya:— I am not moving it.

Sri N. Ramachandra Reddy:– There is one more amendment to the clause which is consequential.

I beg to move.

"In clause 3, sub-clause (d) shall be omitted, and the other sub-clauses shall be re-numbered suitably."

Mr. Deputy Speaker:– Amendment moved.

(Pause)

The question is:

"In clause 2, sub-clause (d) shall be omitted, and the other sub-clauses shall be re-numbered suitably."

The amendment was adopted.

Mr. Deputy Speaker: The question is:

"That Clause 2, as amended, do stand part of the Bill."

The motion was adopted. Clause 2 was added to the Bill.

Clause 1

Mr. Deputy Speaker: The question is:

"That Clause 1 do stand part of the Bill."

The motion was adopted. Clause 1 was added to the Bill.

Preamble

Mr. Deputy Speaker: The question is:

"That Preamble do stand part of the Bill."

The motion was adopted. Preamble was added to the Bill.

Clause 10 (as re-numbered).

Sri T. Viswanatham: I move that Clause 10 (as re-numbered) be re-opened. It has been stated therein that the Irrigation Officer shall withdraw from the construction of the water-course. The words 'withdraw from' are not appropriate there. We may say 'discontinue'.

Mr. Deputy Speaker: - Motion moved.

Sri T. Nagi Reddy:—The Words 'withdraw from' are not appropriate there.

Mr. Deputy Speaker: The question is:

'That clause 10 (as re-numbered) be re-opned and the words 'withdraw from' occuring therein shall be substituted by the word 'discontinue'."

The motion was adopted.

Sri N. Ramachandra Reddy: I now beg to move:

"That the Andhra Pradesh Irrigation (Construction and Maintenance of Water Courses) Bill, 1964, be read a third time."

Mr. Deputy Speaker: Motion moved.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా, ఈ బిల్లు legal గా చూస్తే అనందర్భాలు చాలా ఇచ్చాయి. Financial గా చూస్తే higher cost లో అయ్యే పరిస్థితి ఉన్నది. ఈ మూడింటిని కలిపి మనం ముద్దుగా తయారు చేసి

ఇచ్చాము. Central Government చెప్పింది అంటే వాళ్ళు చెబుతూనేఉన్నారు. అన్ని states లో చేసి అమలు జరిపారా అంటే లేదు. ఉదాహరణకు—మైసూర్ State దీనిని అంగీకరించలేదు మద్రాసు స్టేటు 50 ఎకరాలకు చాలు అన్నారు. నేను నిన్న ఉదాహరణ తీసుకువచ్చి చూపించాను. మేముచేసుకొన్నప్పటికే ఒప్పుకొన్నటువంటి రెవెన్యూ బోర్డు అధికారులు వారు అంతా ఉంటారు. వినకే. దానికి ఏదైనాదారి చూపిస్తారా అంటే—వారు వింటారో లేదో తెలియదు. రామచంద్రారెడ్డిగారికే వినపడలేదు. దానికి జవాబు చెప్పలేదు. అందువల్ల ఈ పరిస్థితులలో ఈ బిల్లును యథాతథంగా ఒప్పుకోవడం చాల కష్ట భాజనమైనవిషయం. తెలంగాణా area నుండి తీసుకువచ్చాము అన్నారు. తెలంగాణా area లో కొన్ని రతుణలు ఉన్నాయి. మూడువేల ఎకరాలవరకు ఆయకట్టు ఉంటే దీనిలోచేరదు. ఇక్కడ అదిలేదు. చిన్న దానికి పెద్ద దానికి అన్నిటికి-Law కు 100 acres అన్నారు. దానియొక్క source గాని, వానిక్రింద ఆయకట్టు ఎంత అనేది indiscriminate గా ఉన్నది.

రెండవది, ఇందాకవారు మాట్లాడుతూ యింకొక కొత్తవిషయంచెప్పారు. నాగార్జునసాగర్ నీళ్ళువస్తే, అంతకుముందు వున్న నీళ్ళకు దీనికి తగాదావస్తే—ఏమిచేయవలసి ఉంటుంది? అన్నారు. అసలు ఆ పరిస్థితి ఎందుకువస్తుందోమాకు బోధ పడడంలేదు, దాని వాటర్ దీనికి, దీని వాటర్ దానికి మధ్య ఏమి తగాదా రావడానికి అవకాశముంది? లేక ఎలైన్‌మెంట్సు మారిపోతాయా? మారితే పెద్దపెద్ద కెనాల్స్‌లో ఎలైన్‌మెంట్సు మారతాయిగాని, చిన్నచిన్న వాటిలో మార్చడానికి అవకాశంలేదు. "ప్లానింగ్ కమిషన్ కోరినది కాబట్టి"—అంటేమద్రాసు గవర్నమెంటు ఉంది, మైసూర్ గవర్నమెంటు ఉంది. వారుకూడ వారివద్ద మంచి డబ్బు తెచ్చుకోవలసిన అవసరముంది. అందువలన, దీనిని యథాతథంగా పడపడం మాత్రం న్యాయంకాదు. అపీల్స్ మొదలైనవన్నీ చేతిలోపెట్టుకొన్నారు. త్వరలోనే స్టాట్యూట్ రూల్స్ చేయబోతున్నాం అంటున్నారు. ఆ రూల్స్ శాసన సభ ముందుకు ఎప్పుడు వస్తాయో తెలియదు. వచ్చినవాటిపై చర్చ గత మూడు సమావేశాలనుంచి లేనేలేదు. ఇన్ని ప్రొవిజన్స్ పెట్టుకుని తీసుకువచ్చిన ఈ బిల్లు ప్రజలకు భారం ఎక్కువ చేస్తుంది తప్ప తగ్గించదని మనవిచేస్తూ కనీసం ఎగ్జిక్యూషన్‌లో నయినా కాస్త జాగ్రత్తగా వుంటారా? అని అడుగుతూ, హెచ్చరిస్తూ విరమిస్తున్నాను.

(శ్రీ ఎ. వెంకటేశ్వరరావు:—అధ్యక్షా, యీ థర్డ్ రీడింగ్ సమయంలో కూడ మా వ్యతిరేకతను తెలియబరచాలని అనుకుంటున్నాము. ఎందుకంటే—ప్రజలకు, ఆయకట్టుదార్లకు ఎక్కడెక్కడయితే వ్యతిరేకంగా వున్నదో, అక్కడ మేము అడిగినప్పుడల్లా ప్రతిఘటిస్తూ వచ్చారు. ఈ సమయంలో ఒకరిద్దరు ఆ పక్షంనుంచి యిది న్యాయమేనని సహేతుకంగా వున్నదని అంగీకరించడం, మంత్రిగారుకూడ డిఫెన్స్‌లో పడిన ఘటనలుకూడా ఉన్నాయి. ఇందులో చాలా స్వీడింగ్ ప్రొవిజన్స్ వున్నాయి అంటే వారు అంగీకరించలేదు. చివరకు జరిగిన దేమంటే-రెవిన్యూ మంత్రిగారు తమ ఆదాయాన్ని గట్టి చేసుకున్నారు; ఎ సి. సుబ్బారెడ్డిగారు తనకు బాధ్యత లేకుండా చేసుకున్నారు. మొత్తం బాధ్యత అంతా ఆయకట్టుదార్లపై పడేశారు. వంద ఎకరాలలోపల వుంటేనే జరుగుతుంది గదా అని మంత్రిగారు అనవచ్చు, కాని. దానిని నిర్ణయించే డిస్క్రిషన్ మీరు ఎవరికి వదిలేశారు? ఒక ఉద్యోగికి అంతా వదిలేశారు. అక్కడ వాస్తవంగా వున్న పరిస్థితులను దృష్టిలోకి తీసుకుని ఎలైన్‌మెంట్ చేయాలనే చిన్న అమెండు మెంటును కూడా మీరు అంగీకరించలేదు. మొత్తం డిస్క్రిషన్ ఆ ఉద్యోగికి వది లేశారు. నీళ్లు యిచ్చే బాధ్యతను, ప్రభుత్వం దానికి కావలసిన ఖర్చులను, ఆ బాధ్యత మొత్తం అంతా ప్రభుత్వం స్వీకరించకపోవడమేగాక, ఎలైన్‌మెంట్ డిస్క్రిషన్ కూడా ఆ ఆఫీసర్‌కు వదిలేశారు. ప్రతిది కూడా వంద ఎకరాల లోప లనే వుండేట్లుగా అయన చేసే అవకాశం యిందులోవుంది. దీనికి మేము గట్టిగా వ్యతిరేకించక తప్పదు ఫీల్డుఛానెల్స్‌కు సంబంధించి, ఎక్విజిషన్, ఆ సందర్భం లో అయ్యే ఖర్చులు, కాల్వల యింటర్ సెప్టింగ్‌కు సంబంధించిన ఖర్చులు, యీ ఖర్చులన్నీ రైతులపై వేయడం జరుగుతుంది. ఇది టాక్సేషన్ కాదని మంత్రిగారు అంటున్నారు. ఇదిటాక్సేషన్ కాకపోతే, మీరు తక్కావీయిస్తున్నట్లా? వారు అర్థం కావడంలేదు. కనీసం తెలంగాణాలోవున్న విధంగా, తక్కావీగా యిచ్చేఎమౌంట్ నుంచి ఖర్చు పెట్టించాలనే ప్రొవిజన్ కూడా ఇందులో అంగీకరించలేదు. కనీసం సగభాగం రైతులపైవేసే విధంగా చేయమన్నా అందుకుకూడా అంగీకరించలేదు, ఇన్‌స్టాల్‌మెంట్సుగా వసూలుచేసే విషయంవస్తే దానిని రూల్సుకు వదిలేస్తా మన్నారు. ఆ రూల్సులో ఏ విధంగా ఏర్పాటుచేస్తారో మేము ఊహించడానికి వీలులేదు. బహుశా మంత్రిగారు చిన్నచిన్న రిపేర్సుమాత్రమే వుంటాయి అనవచ్చు అది అబద్ధం. వాస్తవంకాదు. మనం ఆచరణలో చూస్తున్నాం. నాగార్జున

సాగర్ క్రింద 20 కోట్ల రూపాయిలు ఖర్చు అవుతుందని ఆ మీటింగులో చెప్పడం జరిగింది రైతులపై యిదంతా పడుతుంది. ఒక వైపున అడిషనల్ అసెస్ మెంట్ వేశారు. రైతులక్షేమం కొరకు వేస్తున్నాం అంటున్నారు. ఫెర్ట్ లైజర్స్ మొదలైన సౌకర్యాలు చేయడానికి అంటున్నారు. కాని ఇదివరకువున్న హక్కులన్నీ తీసేసుకునే విధంగా దీనిని తీసుకువచ్చారు కనీసం తెలంగాణాలోవున్న రైతులను రక్షించడానికి కూడా మంత్రిగారు అంగీకరించలేదు. వీటన్నింటినిబట్టి చూస్తే యిది ప్రజలకు వ్యతిరేకమైన చట్టం కాబోతున్నది. ఆయకట్టుదార్లకు వ్యతిరేకమైనది కాబోతున్నది. అందువలన దీనిని వ్యతిరేకిస్తున్నామని మనవి చేస్తున్నాను.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:—అధ్యక్షా, ఈ సందర్భంలో రెండు మాటలు చెప్పాలని ఉన్నది. మిత్రులు వెంకటేశ్వరరావుగారు చాలా విషయాలు చెప్పారు. ప్లానింగ్ కమిషన్ మనను ఎందుకు అడిగారు అంటే ఇరిగేషన్ ప్రాజెక్ట్సుపై తక్కువ ఖర్చు చూపించడానికి. తక్కువగా చూపించిన డబ్బు ఏమి అవుతుంది? ఇండస్ట్రీస్, మొదలైన వాటికి యివ్వాలి. ఇరిగేషన్ ప్రాజెక్ట్సుపై పూర్తిగా ఆధారపడిన పొవిన్షన్ ఏమిటి? ముఖ్యంగా మనం, మద్రాసుకు ఇరిగేషన్ ప్రాజెక్ట్సులేవు. మైసూరుకు ఇరిగేషన్ వుంది, కాని వారికి ఇండస్ట్రీస్ పెచ్చుగా వున్నవి. అందుచేత వారికి ఏమీ నష్టంలేదు. ఇరిగేషన్‌కు యివ్వకపోతే ఇండస్ట్రీస్‌కు పుచ్చుకునేందుకు వారికి బలుకుబడి వున్నది. పుచ్చుకుంటున్నారు కూడాను. మనకు జరుగుతున్నదేమంటే—ఇండస్ట్రీస్ వారు ఇవ్వరు. ఇరిగేషన్ ప్రాజెక్ట్సుపై డబ్బు తక్కువ చూపించి మీ పనులు మీరు చేసుకోండి అంటున్నారు. ఇరిగేషన్ ప్రాజెక్ట్సుకు యిచ్చేడబ్బు కూడా తగ్గించి, ఆ మిగిలినది కూడా ఇండస్ట్రియల్‌గా బాగా అభివృద్ధి అయినవారికే యిస్తున్నారు. అయితే మనకు యివ్వకూడదా? అంటారు. చరిత్ర చూస్తే గత పదేళ్లలో ఏమి జరిగినది మనకు కనబడుతున్నది ఇప్పుడు జరుగుతున్న వాదోపవాదాలు కూడా గమనించండి. వస్తాయనుకున్న ఇండస్ట్రియల్ ప్లాంట్స్ మనకు రాకుండా వెనక్కుపోతున్నాయి. సెంటర్ పెట్టవలసినవి కూడా తగ్గిపోతున్నవి. ప్లానింగ్ కమిషన్ వారు ప్రత్యేకంగా మనను ఇరిగేషన్ ప్రాజెక్ట్సు ఖరీదు తగ్గించి చూపించమని అంటున్నట్లయితే—యిప్పుడు చంబల్ ప్రాజెక్టు వున్నది, ఎంత అయింది దాని ఖరీదు? మన నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు సంబంధించి ఫీల్డ్ చానెల్స్ యిదివరకు ప్లాన్ ప్రకారంగా కట్టుకున్నప్పటికి ఎంత అయింది? ఎకరానికి, చంబల్ క్రింద,

నాలుగు వందల యాభైరూపాయిలో ఎంతో అవుతుంది. అది పదిహేను వందల రూపాయిలవరకు వెళ్లింది. ఎందుకని మన ప్రొడెక్షన్ కాస్ట్ తగ్గించమని ప్లానింగ్ కమిషన్ అంటున్నారు? ఎందుకంటే—అక్కడ వారికి యింకేమీ కనిపించడంలేదు, మన గవర్నమెంటువారు ప్లానింగు కమిషన్ ముందున్న యాస్పెక్ట్స్ చెప్పాలి. ప్రొడెక్షన్ కాస్ట్ తగ్గించాలని మనం సంతోషిస్తున్నాముగాని, దాని రిపర్కషన్స్ ఏ విధంగా వుంటాయో గమనించాలి మనకు తగ్గుతుంది రైతులపైభారం పెచ్చుతుంది. ఇతర ప్రాంతాలలో కంటే యిప్పటికే చాలా పెచ్చుగా వేశాము వేసినా, వేరే ఇన్కంవుందా, అంటేలేదు. పర్ కాపిటా ఇన్కం తక్కువ, నేషనల్ ఔట్పుట్ కూడా చాలా తక్కువ. ఇటువంటి పరిస్థితులలో దీనికి ఒప్పుకొనడం చాలా పొరబాటు అని మనవి చేస్తున్నాను. ఆయితే తప్పదని మునుపు మెజరాటీవున్న గవర్నమెంటు అంటే అందులో కొన్ని సవరింపులు చెప్పామనుకోండి దాని అర్థం దానిని మేము ఒప్పుకున్నామనికాదు. మేము దానికి వ్యతిరేకంగానే వున్నాము. ఇందులో రెండు యాస్పెక్ట్స్ వున్నవి. రైతుపైభారం ఎలాగూ వున్నది. సెంట్రల్ గవర్నమెంటునుండి వచ్చే డబ్బు తగ్గిపోవడానికి అవకాశం. వారు మనకు ఇండస్ట్రీస్ యిన్వరు ఇర్రిగేషన్ ప్రొడెక్షన్ను తగ్గినప్పటికి, మైసూరు, మహారాష్ట్ర ప్రాంతాలకు యిండస్ట్రీస్ పద్ధులో బాగా వెడుతుంది. ఇటువంటి రిపర్కషన్స్ యిందులో వున్నాయి, మూడవ పాయింట్, ప్రధానమైనది. నేను ఎక్కువగా చెప్పదలచుకోలేదు. రూల్సు చేస్తాం అంటున్నారు. ఒక సంప్రదాయమును ఏర్పాటు చేస్తే బాగుంటుందని నేను మనవి చేస్తున్నాను హౌస్కు సంబంధించి ఒక రూల్సు కమిటీ ఆనేదానిని వేసి దానిపై ప్రత్యేకంగా వేసినా, లేక జనరల్గా వేసినా, మొట్ట మొదటనే మీరు ప్రామల్గేట్ చేసినప్పుడే, అంటే గెజిట్లో అబ్జెక్షన్స్ ఇన్వైట్ చేస్తున్నమాట నిజమే. గెజిట్ మాకు వచ్చేటప్పటికి ఆ సమయం కాస్తా అయిపోతుంది ఒక్కొక్కసారి చూడడానికి కూడా అవకాశం వుండదు, కాబట్టి వీటిని ఫైనలైజ్ చేసేముందు రూల్సు కమిటీకి పంపి యిందులోని సాధకబాధకాలు వారు ఆలోచించడానికి అవకాశం యిస్తే బాగుంటుంది. అడ్వాంటేజ్గా వేసినా సరే. ఫైనలైజేషన్కు ముందు వారికి పంపించి అక్కడ యిందులోని ప్లస్సుమైనస్సులన్నీ ఆలోచించిన తరువాత ఫైనలైజ్ చేస్తే బాగుంటుందని, అందుకు ఆలోచించమని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ వి. రాజగోపాలనాయుడు.—అధ్యక్షా, ఇందులో ఒక చిక్కు ఉన్నది. ఏ ప్రాజెక్టు అయినాసరే సరియైన సమయంలో, టార్గెట్ ప్రకారంగా కనుక పూర్తి చేసినట్లయితే పెద్ద కష్టం వుండదు. కాని ఆవిధంగా జరగడంలేదు. ప్రణాళిక వేసేటప్పుడే దీనికి యింత డబ్బు ఖర్చు అవుతుంది, యింత సమయం పడుతుంది అనే ఎస్టిమేషనే సరిగా వుండడం లేదు, ఏ ఎస్టిమేషన్ అయినా వరే తీసుకోండి. ఒక రూపాయి అవుతుందనుకుంటే ఒకటిన్నర రూపాయి అవుతున్నది. ప్లానింగ్ కమిషన్ యీ విషయంలో థరోగా ఫెయిల్ అయింది. నాగార్జునసాగర్ ప్రాజెక్టే ఉదహరణకు తీసుకోండి. 60-91 కోట్లు అనుకుంటే యీ వాటికి 140 కోట్లకు రీచ్ అయింది. ఇంత పెచ్చు కావడానికి కారణమేమిటి? అలస్యం చేయడంవలననే, ప్లానింగ్ కమిషన్ ఫెయిల్ అయి, ఆ నష్టాన్ని రైతులపై రుద్దడానికి ప్రయత్నించడం చాలా తప్పుటు పంధా, దానిని మన ప్రభుత్వం ఏమాత్రం కూడా ఎదిరించడం లేదు.

(Mr. Speaker in the Chair)

దీనిని మన ప్రభుత్వం ఏ మాత్రం ఎదిరించలేదు. ప్లాను ఇంప్లిమెంటు చేయడంలో ప్రభుత్వం, ప్లానింగు కమిషను ఫెయిల్ అయిన తరువాత రైతుల మీద యీ విధంగా భారం మోపినట్లయితే ఎవరూకూడ అంగీకరించరు. అంగీకరించడానికి సిద్ధంగా లేరు. కాబట్టి దీనిని మేము వ్యతిరేకిస్తున్నాము.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—అధ్యక్షా, నేను రెండు ముఖ్యమైన విషయాలు మాత్రమే చెప్పదలుచుకొన్నాను. దీనివల్ల రైతులైన అదనంగా భారం వస్తుందని ప్రతిపక్ష సభ్యులు ఒక అపవాదం వేవదీశారు. ఒకవేళ ఫీల్డుఛానల్స్, బోదె ఛానల్స్ మైన్యూట్‌గావున్న ప్రతి ఒక్క ఛానలుకూడ ప్రభుత్వమే తీసియిచ్చేటట్లయితే ఆ ఖర్చు అయినా జనరలు టాక్స్‌షేయర్ పైన పడుతుందిగాని వేరే వారు ఎక్కడనుండో తెచ్చిచేసేదికాదు. మనం బడ్జటు చూస్తే—మేజరు ఇరిగేషను ప్రాజక్టుల పైననే ఖర్చుచేస్తున్నాము. కొన్నికోట్ల రూపాయలు అప్పు తెచ్చాము. ఆ అప్పుమీద కొన్నికోట్ల రూపాయిల వడ్డీ చెల్లిస్తున్నాము. మేజరు ప్రాజక్టులకోసం అప్పుతెచ్చి, ఆ అప్పుపైన పది, పదెనిండు కోట్ల రూపాయల వడ్డీ చెల్లిస్తున్నాము అని చెప్పారు. అప్పుతెచ్చి మేజరు ప్రాజక్టుల కట్టించేటప్పుడు ఆంతటితో తృప్తిపడకుండా అంతోఇంతో లాభం పొందుతున్న ప్రతి ఆయకట్టు దారుకూడ తన 5 పెంట్లకు, పది సెంట్లకు లేక ఒక ఎకరాకు చిన్నచిన్న కాలువలకూడ

ప్రభుత్వం ప్రవ్వించి యివ్వాలని అడగడంలో ఏమి సోషల్ జస్టిస్ ఉందో తెలియడంలేదు. ప్రభుత్వమే యీ పనికి పూనుకుని రూపాయతో కావలసిన దానికి 4 రూపాయలు ఖర్చు పెట్టి చేస్తే ఆ భారం ఎవరు మోస్తారో ప్రతిపక్ష సభ్యులు చెప్పడంలేదు. ఆయకట్టు రైతుల తరపున కృత్రిమమైన సానుభూతి నటిస్తూ డినరల్ టాక్స్ పేయరుపైన పడబోయే భారాన్ని—ఇందులో ఏవిధమైన సోషల్ జస్టిఫికేషన్ ఉందో వారేమీ చెప్పడంలేదు. మా ప్రాంతాలలో ఫీల్డు బోదెలు ప్రవ్వడంలో కష్టాలు ఉన్నాయి. పది ఎకరాల ప్లాటువున్న రైతు ప్రతిఎకరాకు అర్ధ ఎకరాకు ప్రవ్వమని అడుగుతాడు. ఎకరా, అర్ధ ఎకరావున్న పట్టాదారుకి ఫీల్డు బోదెలు ప్రవ్వించినప్పుడు నాకు పది ఎకరాల ప్లాటుపుంది. నా చేనుకు మాత్రమే తెచ్చి వదిలేస్తే ఎలా? ప్రతి అర్ధ ఎకరాకుకూడ ఫీల్డు బోదె ప్రవ్వించండి అని అడుగుతున్న ఘటనలు లేకుండా పోలేదు. కొత్తగా డెవలప్ అవుతున్న ఆయకట్టులలో మినిమం బ్లాక్ వంద ఎకరాలు అని పెట్టుకొని అంతవరకే మేజరు ఫీల్డు ఛానల్స్ తీసుకువచ్చి రైతులకు వదలడం, ఆ రైతులు మిగతా ఏర్పాట్లన్నీ తక్కువ ఖర్చుతో చేసుకోవడం వారికి సౌకర్యం. జనరల్ టాక్సు పేయర్‌కు కూడ సౌకర్యంగా ఉంటుంది. రైతుపైన భారం అవుతుంది, ఎడిషనల్ టాక్సేషను, ఎడిషనల్ రెవెన్యూ, పి.డబ్ల్యు.డి. కి తక్కువ పని అని చెప్పడం సబబుగా లేదు. ఈ ఆక్టు అవశ్యకత ఎంతైనా ఉన్నది. ఇందులో సంపూర్ణమైన సోషల్ జస్టిస్ వున్నదని విన్నవిస్తూ విరమిస్తున్నాను.

శ్రీ టి. నాగిరెడ్డి:—అధ్యక్షా, ఇది ఎట్లాగూ, మేము వ్యతిరేకంగా ఓటు చేసినా, చట్టం కాబోతున్నది. అసలు ఇది లేవటానికి ప్రధాన కారణాలు చెప్పాడు. ఈ చట్టమే లేకపోతే పెద్దపెద్ద ప్రాజెక్టుల క్రింద తగిన ప్రొడక్షను రావడంలేదనేది ప్రధానకారణంగా మంత్రిగారు చెప్పారు. దానిని చాలా పట్టుదలగా అయ్యపురెడ్డిగారు బలపరిచారు. ఇటువంటి చట్టం లేకపోవడంవల్ల పెద్ద పెద్ద ప్రాజక్టుల క్రింద నీరు పారడంలేదు, పంటలు సరిగా పండడంలేదు, ఈనాడు దేశంలోవున్న ఆహార సమస్యను పరిష్కారం చేయడానికి ఇది ఒక అడ్డంకుగావుంది అని యీ బిల్లు తెచ్చారు. అయ్యపురెడ్డిగారు దానిమీద వివరంగా వాదించారు. నేను ఒక ప్రశ్న అడుగుతున్నాను. అసలు మనం యీ ప్రాజెక్టులను ఇవ్వుడే కట్టుతున్నామా, ఇంతకు ముందెన్నడూ కట్టలేదా, ఇన్నాళ్ళూరాని కొత్త అనుభవం ఆనాడు అడగని రైతులు యీనాడే అడుగుతున్నారా? అధ్యక్షా, నేను లా చదివాను. కాని పాస్ కాలేదు. అది నాఅదృష్టమే అనుకొంటాను. అది పాస్‌అయితే

ఏదోవిధంగా తమకున్న అభిప్రాయాన్ని నెగ్గించుకోవడానికి ఏదో ఒక కారణం చెప్పడం అలవాటు అయిపోతూ ఉంటుంది, నేను నిన్న ఒక విషయమై సూటిగా ప్రశ్న వేశాను. మంత్రిగారు సమాధానం యిచ్చారు. అయ్యపురెడ్డిగారు వినినట్లు లేదు. లో లెవెల్ కెనాల్ క్రింద యీ చట్టంవల్ల రైతులకు పడబోయే భార మెంత, ప్రభుత్వానికి ఎస్టిమేటెడ్ ఖర్చు ఎంత అయింది అని అడిగితే వారు 20 లక్షలని చెప్పారు. అది ఒప్పో, తప్పో నాకు తెలియదు. కొంచెం హెచ్చు కావచ్చు, లేక తక్కువ కావచ్చు. ఈ 20 లక్షలలో ఒక లక్ష చిల్లర ఎకరాకు పడింది. కొన్నికొన్ని చోట్ల ఎక్కువ అవుతుంది. ఈ భారాన్ని రైతులమీద ఎందుకు మోపుతున్నారని మేము అడుగుతున్న ప్రశ్నకు ఒక కారణం ఉంది. ఇటువంటి ప్రాజెక్టు కట్టబోతున్నాము కాబట్టి అదనపు శిస్తుచట్టం ఆన్నారు. ఇటువంటి ప్రాజెక్టు కట్టబోతున్నాము కాబట్టి ఇరిగేషను ఎక్కువ చేస్తున్నాము, వెటర్ మెంటు లెవీ అన్నారు. ఇటువంటి ప్రాజక్టులు కట్టిన తరువాత నీరు వాడుకోలేరు కాబట్టి ఖర్చు పెట్టుకొని కాలవలు త్రవ్వుకోమంటున్నారు. రేపు ఒక మేజర్ కాలవ త్రవ్వేస్తాము, మిగిలినవన్నీ మీరే త్రవ్వుకోండి అంటే అయ్యపురెడ్డిగారు తప్పుపట్టవచ్చు. మేము త్రవ్వినా, మీరు త్రవ్వినా ప్రజలే యిచ్చుకోవాలి కాబట్టి మీరే యిచ్చుకుంటే నష్టం ఏమిటని లాయరు వాదం బయలుదేరుతుంది. కాని ఒకటిమాత్రం నేను చెబుతున్నాను. నిన్న ఒక సూచన చేశాను. అది అమలు చేస్తారని నా ఆశ. రైతులమీద యీ భారం వేస్తే పంటలుమాత్రం పండవు, ఆ భూముల ఇరిగేషను సొర్సెస్ వాడుకోరు. రైతులకు యిప్పటికే అప్పు పెరిగింది, రూరల్ డెట్ ఎంక్వయిరీ కమిటీవేసి ప్రభుత్వం ఎంక్వయిరీ చేయిస్తే నేను చాల సంతోషిస్తాను. ప్రభుత్వం రైతులమీద భారంమీద భారం వేస్తున్నారు. ఈ భూములు ఆయకట్టులోకి రాకుండా వుండడానికి కారణం ఇలాంటి చట్టం లేక పోయినందువల్ల కాదని నేను—తిరిగి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. రైతులు నీరు కావాలని కోరుకుంటారుకాని పద్దని ఎవరూ కోరరు. సేద్యంలోకి తీసుకు రావడానికి వారికి ఆర్థికస్థోమత లేక పండించలేక వదిలిపెడుతున్నారుకాని ఇంకొక కారణంకాదు. దీనివల్ల ఆర్థికస్థోమత తగ్గుతుందని నా భయం. జాగ్రత్తగా ఆలో చించాలి. ఈ సందర్భంలో యీబిల్లు తేవడం అనుచితం, అనాలోచితంకూడాను. అధిక పంటలు కాకుండా, తక్కువ పంటలను దోహదం చేసే చట్టం అవుతుందని నేను ప్లెయిన్‌గా చెబుతున్నాను. తక్కావి లోన్స్ మాదిరిగా—త్రవ్వించే కాల వలకయ్యేఖర్చు పది పన్నెండేళ్ళలో తీర్చుకోడానికి అవకాశం యివ్వాలి. తెలం

గాంధీ చట్టములోవున్న క్లాజును యిందులో లేకుండా జాగ్రత్తగాచూచి తీసేశారు. ఆ క్లాజు రూల్స్‌లో పెడతామని అన్నారు. కనీసం ఆపనైనా చేయించాలని కోరుతున్నాను. ఇది రైతు వ్యతిరేకత, రైతు విద్రోహచట్టం, అనాలోచితమైనచట్టము అవుతుంది. పంటలు ఎక్కువగా పండించడానికి పనికివచ్చేదికాదు. ఆది గ్రోమోర్ ఫుడ్ కాంపెయిన్‌కు వ్యతిరేకం అని మంత్రిగారికి చెబుతూ, మేము వ్యతిరేకించినా వారు అంగీకరిస్తారు కాబట్టి రూల్స్‌లోనైనా రైతులకు సౌకర్యం కలిగించాలని కోరుతున్నాను

(Sri V. Visweshwar Rao rose)

Mr. Speaker :- I am sorry: we have to finish all these Bills before 12-30 p.m.

Sri T. Nagi Reddy :- Generally at the Third reading-of course nowadays tradition are not followed-the Ministers give a reply, but not a member with a political sting in it. I was not ready to get up. As a matter of fact I had asked Mr. Venkateswara Rao to speak on behalf of the party. I expected the Minister to give a reply, but Mr. Ayyapu Reddy now-a-days thinks that a political sting should be given to his speech and he got up in the place of the Minister. That is why I had to get up.

Mr. Speaker :- I knew I was committing a mistake in allowing Mr. Ayyapu Reddy to speak.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:—అధ్యక్షా, క్రొత్త విషయాలు మాత్రం ఏమీ చెప్పలేదు. ఇదివరకు చెప్పిన విషయాలే మరల చెప్పారు. ఆంధ్రరాష్ట్రంలోనే ప్రత్యేకంగా ఇరిగేషన్ ప్రాజక్టులున్నాయని విశ్వనాధంగారు చెప్పారు. అన్ని రాష్ట్రాలలోను పెద్ద ప్రాజక్టులున్నాయి. ఇతర రాష్ట్రాలలోకూడ చేపట్టిన పెద్ద ప్రాజక్టులున్నాయి; అక్కడ అనుభవం దృష్టిలో పెట్టుకున్నతరువాతనే ప్లానింగ్ కమిషన్, irrigation potential utilise కాకపోవడానికి కారణాలు ఆలోచన చేసిన తరువాత—ఇది ఒక్కటే కారణం కాకపోయినా ఇదే major cause అవడంవల్ల—ఆయకట్టులు డెవలప్ కాకుండా ఉండిపోతున్నాయి; కోట్ల రూపాయలు ఇతర దేశాలనుంచి అప్పులు తెచ్చుకుంటున్నాము. దానికి వడ్డీలో కూటు

చెల్లించుకోవలసివుంది–ఇవన్నీ ఆలోచన చేసినతరువాత ఆయకట్టు డెవలప్ కావ టానికి ఇటువంటి బిల్లు ఆవసరమని అనుకొని suggestion యిచ్చారు. దానిని బట్టి చాలా రాష్ట్రాలలో చట్టాలు చేశారు. మన రాష్ట్రంలో ఇప్పుడు చేసుకుంటు న్నాము. ఇతర రాష్ట్రాలవారు limits పెట్టుకుంటున్నారు అంటున్నారు. ఇతర రాష్ట్రాలలో limits revise చేసుకోవాలనే ఆలోచన ఉందని తెలుస్తున్నది. దానిని అనుసరించి, నేను ఇదివరకే మనవిజేసినట్లుగా తెలంగాణాలోను, ఆంధ్రలోను uniformity తీసుకురావటాని. ఆ విధంగా చేయడం జరిగిందని ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరంలేదు. రైతులపై అధికంగా శిస్తులు వేసే ఉద్దేశం లేదు. ప్రాజక్టు cost తగ్గించుకొన్నంత మాత్రంచేత కీర్తి వస్తుందని రైతులపై వేయాలని లేదు. Cost తక్కువయితే వేరే ప్రాజక్టులు చేపట్టడానికి అవకాశం ఉంటుంది. రైతులపై అధికంగా భారం పడేదేమీలేదు. 100 ఎకరాలు తగ్గించి 50 ఎకరాలు పెట్టాలని అన్నారు. 50 ఎకరాలు తగ్గించి 25 ఎకరాలు పెట్టాలని కొందరన్నారు ఈ విధంగా తగ్గించినంత మాత్రంచేత భారం ఎట్లా తగుతుందో నాకు అర్థంకావట లేదు. తగ్గించినకొద్దీ రైతులు ఎక్కువ అవుతారు ; extent ఎక్కువ అవుతుంది. ఆ proportion మీదనే ఉంటుంది. ఎకరాలు తగ్గినంత మాత్రంచేత కొద్ది బేధం వస్తే రావచ్చును కాని హెచ్చుగా బేధం ఉండదు. ఇందులో పన్నులువేసి ఖజా నాకు వచ్చేడబ్బులేదు. ఎవరి field channel వారే త్రవ్వుకోవాలని ఉద్దేశం. ప్రభుత్వం త్రవ్వించి వసూలు చేసుకోవాలనికాదు. వారు త్రవ్వకపోతేనే ఆ ప్రశ్న ఉత్పన్నం అవుతుంది. రైతులు manual labour ఉపయోగించి త్రవ్వు కుంటే ప్రభుత్వం alignment మొదలైనవన్నీ చెబుతుంది. అట్లా అయితేనే ఆయకట్టు develop అవుతుంది. Irrigation potential utilisation సక్రమం అవుతుంది, Grow more food కు కూడా దోహదం అవుతుంది. సదుద్దేశంతో హెచ్చు పంటలకోసం ఈ బిల్లు తెచ్చామని మనవిచేస్తున్నాను.

Mr. Speaker :— The point that they want you to consider seriously is regarding Rules.

శ్రీ ఎన్ రామవంద్రారెడ్డి :—రూల్సు సక్రమంగా జాగ్రత్తగా చేయాలని వాదిలాల వారు సెలవిచ్చారు. జాగ్రతగా చేయటం జరుగుతుంది. ఇక్కడ టేబిల్ పై పెట్టబడతాయి. Implementation కూడ జాగ్రతగా జరుగుతుంది.

Mr. Speaker :— So far as the recovery of the amount is concerned, either you give Taccavi loans or collect the amount by instalments. That is the only thing they were pressing.

(శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :—లోన్స్ ఇదివరకు ఇస్తూనే ఉన్నారు.

Mr. Speaker :— For this purpose-in the present context-they want a provision.

(శ్రీ టి. నాగిరెడ్డి :—తెలంగాణా చట్టంలో కాలువలు త్రవ్వుకోడానికి తక్కావీ లోన్స్ మాదిరిగా ఇచ్చి ఆ పద్ధతిలోనే వసూలుచేయాలని ఉన్నది. ఆ విధంగా చేశారోలేదో అనేది వేరే విషయం. చట్టంలో ఉన్నది.

Sri N. Ramachandra Reddy :- That will be considered.

Mr. Speaker:- You recover the amount on instalment basis.

(శ్రీ తెన్నేటి విశ్వనాథం :—రూల్సుచేసేముందు ఒక కమిటీ మాదిరి వేసి వారితో సంప్రదించిన తరువాత financial decision తీసుకోవాలని—ఇక్కడకు వచ్చిన తరువాత use లేదు,

(శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :—మీ ఆమోదంలేని రూల్సు pass కావుకదా? మరల కొత్త కమిటీలు వేసే సాంప్రదాయం ఎందుకు?

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—మేము అంగీకరించిన తరువాతనే అమలు జరుపుతామంటే—by that time అమలు అవుతాయి.

(శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :—మీ ఆమోదం అయేవరకు అమలు చేయమని హామీ ఇవ్వాలంటే ఇస్తాను.

(శ్రీ తెన్నేటి విశ్వనాథం :—స్పెక్షనులో వ్రాయలేదు కదా? ముందుగా కమిటీ వేసి కొంచెం consult చేసిచేయాలని.

(శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :—Informal గా చేస్తే చేయవచ్చును. There is no necessity for any provision. వేరే కమిటీ ఎందుకు? అవసరం అనుకుంటే consult చేసి రూల్సు చేయవచ్చును.

(శ్రీ తెన్నేటి విశ్వనాథం :–ఏ కమిటీ అయినా పిలవకపోతే ఎట్లావస్తారు?

Mr. Speaker :– What he (the Minister) says is tha anyhow the rules will be placed on the Table of the House.

(శ్రీ తెన్నేటి విశ్వనాథం :–After comming into effect లాభంలేదు. Framing కు ముందుగా అయితే మంచిది. మంచి సాంప్రదాయం ఆరంభం చేయించండి.

(శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :–ఈ ఒక్కదానికేనా–అన్నింటికినా ?

(శ్రీ యన్. రామచంద్రారెడ్డి:–దానికి ఆరంభిస్తే మిగతా వారు follow అవుతారు.

(శ్రీ యన్. రామచంద్రారెడ్డి.–సబార్డినేట్ లేజిస్లేషన్ కమిటీవారు చూస్తారు కదా! Table మీద కూడా పెడతారు.

(శ్రీ తెన్నేటి విశ్వనాథం :–అప్పటికి Law అయిపోతుంది–తరువాత మీ ఇష్టం.

(శ్రీ కె. ఎల్. నరసింహారావు.–House అంగీకరించిన తరువాతనే అమలు అవుతాయని మీమీ ఇస్తున్నానని మంత్రిగారు అన్నారుకదా, అన్న తరువాత సరిపోయింది.

(శ్రీ తెన్నేటి విశ్వనాథం:–Act ముందు మీమి పనిచేయదు.

(శ్రీ వి. విశ్వేశ్వరరావు:–తెలంగాణా యాక్టు ఆంధ్రకు వర్తింప జేస్తామని మంత్రిగారు చెబుతున్నారు. రెండింటిని సమన్వయం చేయడానికి ఈయాక్టు తెచ్చామని మంత్రిగారు అన్నారు.

(శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి.–అదికాదు. ఇరిగేషన్ యాక్టుతో సమన్వయం జరుగుతుందని అన్నాను కాని దానికి దీనికి సంబంధం ఏమిటి?

(శ్రీ వి. విశ్వేశ్వరరావు.–ఇదివరకు ఒక యాక్టు ఉందని చెప్పారు.

శ్రీ యన్. రామచంద్రారెడ్డి.—అదినేను చెప్పలేదు. ఇరిగేషన్ యాక్టుఉంది, దానితో సమన్వయం చేసుకోవచ్చు అన్నాను.

శ్రీ వి. విశ్వేశ్వరరావు.— తెలంగాణా యాక్టులో రైతులకు తక్కావి లోన్సుమాదిరి ఇవ్వాలని ఉందని అన్నారు. తెలంగాణాయాక్టు అమలు చేయడం జరిగిందా? ప్రభుత్వంనుంచి రైతులు తీసుకుని, తరువాత వారినుంచి వసూలు చేయడం జరిగిందా?

Mr. Speaker:-You wanted to say something, Mr. Ayyapu Reddy ?

Sri E. Ayyapu Reddy:-Nothing, Sir, except some personal explanation on the reference of the hon. Member, Sri Nagi Reddy. Of course it is usual when an argument is weak, to indulge in the attack of the opponent. It is common, Sir.

Mr. Speaker:-You do the same thing;

Sri E, Ayyapu Reddy:-I have never done that. I have carefully avoided any reference to any individual at all. I have been meeting the argument only and I have been trying to say that I have been feeling about it. I never made a reference to the individual or his profession or his capacity to mislead.

శ్రీ వి. సుబ్బయ్య (యర్రగొండిపాలెం):-మీరు చెప్పిన effect రాలేదు. చట్టంలో లేకుండా రూల్సులో ఎట్లా వస్తాయి?

శ్రీ యన్. రామచంద్రారెడ్డి:-తక్కావి మాన్యుయల్‌లో ఉంటుంది.

To grant loan for such purposes there is the Taccavi Manual.

Mr. Speaker;-I may tell you one thing from my experience. So far as the Government is concerned the Ministers take their own time for placing these things on the Table of

the House. From my experience I am telling I can quote instances. They have been placed on the Table after one, two or three years. Even if I refuse permission for placing them on the Table of the House, they are still good law. So you take your own time. I am not referring to this particular case – but there are a number of instances where they placed papers on the Table of the House after one, two or three years and it is not as though it does not become law till it is actually approved by the House. That is the point they are trying to make.

Sri N. Ramachandra Reddy: This is of a special nature, Sir.

శ్రీ వి. విశ్వేశ్వరరావు:—వారి సమాధానంలో కో ఆపరేటివు ఆక్టుకి సంబంధించిన బైలాస్ నిన్నచేబిలు మీద పెట్టారు.

Mr. Speaker:—You did not give specific instances. There are a number of instances.

శ్రీ వి. విశ్వేశ్వరరావు:—అవ్వుడే ఆక్టు అయిపోయింది. అమలు జరుగుతూనే ఉంది. ఎలక్షన్లు జరిగి సొసైటీలు ఏర్పడుతున్నాయి. ఈ మధ్యమేము Subordinate Legislation Committeeలో కొన్ని పరిశీలించడం జరిగింది. There are so many things which are not consistant with the Act. అవన్నీ చెప్పవచ్చునో లేదో తెలియదు. కాని, వానిని పరిశీలిస్తామని డిపార్టుమెంటు వారు చెప్పడం జరిగింది. అట్లాంటివి అనేకం చెప్పగలము.

Sri N. Ramachandra Reddy:—But in this case I will take special interest and I will see that it is placed as early as possible.

Mr. Speaker: The question is:

"That the Andhra Pradesh Irrigation (Construction and Maintenance of Water Courses) Bill, 1964, as reported by the Regional Committee, be read a third time".

The motion was declared adopted.

A poll was demanded and the House divided:

Ayes ... 79 Noes ... 44 Neutrals ... Nil.

The motion was adopted.

Mr. Speaker :— Now the Minister for Revenue Sri N. Ramachandra Reddy will move the 'Andhra Pradesh Splitting up of Joint Pattas Bill, 1964, for the first reading.

The Andhra Pradesh Splitting up of Joint Pattas Bill, 1964.

Sri N. Ramachandra Reddy:– Sir, I beg to move:

"That the Andhra Praeesh Splitting up of Joint Pattas Bill, 1964, be read a first time"

Mr. Speaker; Motion moved.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: ఈ బిల్లు అవసరం ఏమిటో చెబితే తరువాత మేము మాట్లాడతాము.

శ్రీ యన్. రామచంద్రారెడ్డి:—అధ్యక్షా, ఇది ఒక సింపిల్ బిల్లు అయినా చాల ముఖ్యమైన బిల్లు. ఇదివరకు జాయంటు పట్టాలు ఏవైతే ఉన్నాయో వాటి నుంచి రైతులకు చాలా యిబ్బంది కలుగుతోంది. అయితే యిప్పుడు existing, Boad's Standing orders ప్రకారంగా కూడా జాయంటు పట్టాలు విభజన చేసుకొనడానికి అవకాశం ఉంది. కాని చాలమంది రైతులు ఈ ప్రొవిజనును ఉపయోగించుకోవడంలేదు. ఒక చానిలో జాయంటుపేరు హోల్డరు ఒకతను విభజన చేసుకోవాలని అనుకున్నా యింకో పట్టాదారు ఆక్షేపణ తెలిపితే ఉన్న ప్రొవిజన్సు ప్రకారంగా ఉపయోగం జరిగేటట్లులేదు. దీనిననుసరించి రైతులు ఎంత extentకు తాము అధికారులో ఎంత possessionలో ఉన్నారో ఎంత land revenue యివ్వాలో తెలియదు, తక్కువిలోన్సు తీసుకోవాలనుకున్నా ఆ విధముగా అందరు పట్టాదార్లు ఏ objections తెలుపకపోతే మాత్రం loans రావడానికి అవకాశం ఉంది. చానినుసరించి రైతులు చాలా యిబ్బంది పడుతున్నారు కనుక కంపల్సరీగా split up చేయాలని ప్రభుత్వం ఉద్దేశించి ఈ బిల్లు తీసుకువి రావడం జరిగింది. చాల జాయంటు పట్టాలు ఆంధ్రలో ఉన్నాయి. తెలంగాణాలో

కొద్దిగా ఉన్నాయి. వాటి విభజన జరుగక పోవడంవల్ల రైతులు ఎంత land revenue యివ్వాలో తెలియడంలేదు. అమ్ముకొనడానికి difficulties చాలా వస్తున్నాయి. ఎవరి స్వాధీనంలో ఎంత భూమి ఉందో ప్రొవైిటరీ రైట్సు రిజిస్టెర్డు అయితే అమ్ముకొనడానికి గాని లోన్సు తీసుకొనడానికిగాని land revenue యివ్వడానికిగాని ఉపయోగపడుతుంది. లేకుంటే అన్ని చోట్లా కాదుగాని కంప్లయింట్సు వస్తూనే ఉన్నాయి. అక్కడ విలేజి ఆఫీసర్స్ 50 ఎకరాలు జాయంటు పట్టా ఉంటే 5 ఎకరాల land revenue ఒకరి దగ్గరనుంచి 30 ఎకరాల land revenue ఒకరి దగ్గరనుంచి ఆ విధముగా 50 ఎకరాల పట్టా ఉన్నచోట 60 ఎకరాల land revenue వసూలుచేసి నారని కంప్లయింట్స్ వస్తున్నాయి. ఇంత land revenue అని స్థిమితం లేకుండా యిబ్బందులు కలుగుతున్నాయి. B.S.O. Provisions అనాదిగా ఉన్నవి apply చేసి split up చేయడానికి fees చాళాలుచేసి చేసుకొనడానికి అవకాశం ఉన్నప్పటికీ రైతులు ఏ కారణం చేతనో, తెలిసో తెలియకో procedureలో ఉన్న ఇబ్బందుల వల్లనో చర్యతీసుకొనక యిబ్బందులు పడుతున్నారు. కంప్లస్సరిగా split up చేస్తే యిబ్బందులు తొలగిపోతాయి. పట్టాదారుకి ఎంత భూమి ఉన్నదో మంచి lines లో specify చేయడానికి అవకాశం ఉంది. అందుచేత జాయంటు పట్టాలను కంపల్సరీగా split up చేయడానికి ఈ బిల్లు తెచ్చాము. జాయంటు పట్టాలను split up చేస్తే ఎవరికి ఎంత extent భూమి ఉందో స్పష్టం అవుతుంది. Field మీద ఉన్న position పట్టాదారుని పాసుబుక్కులో reflect అవుతుంది, ప్రతిఫలం సక్రమంగా చెల్లించడానికి అవకాశం ఉందని ఈ బిల్లు ఉద్దేశించ బడుతోంది.

శ్రీ ఎన్. వేమయ్య:—ఆధ్యక్షా, ప్రభుత్వ పక్షంనుంచి మాట్లాడేటప్పుడు ఒకటి అంటారు. ప్రతిపక్షం ఎప్పుడూ ఒకటైనా అభినందించుతారా, తిట్టడం తప్ప అనడం వారికి పరిపాటి అయినది. మంచి measure తెస్తే తప్పకుండా అభినందిస్తాం, తప్పకుండా అభినందించాలి. ఈ ఆక్టు మంచిదే. దానిని అభినందించాలి. తీసుకు వస్తున్నారు, కాని రెండు aspects దీనిలో ముఖ్యంగా చూడాలి, Act తీసుకు వస్తున్నాం. ఆక్టులున్నాయి. Implementaion లో fail అవుతున్నాము. Implementation చేయడంపైన ప్రధానంగా అంతా ఆధారపడి ఉంది. Implement చేయడానికి ప్రభుత్వం దగ్గర ఆలోచన ఉందా? ప్రత్యేక మైన మెషినరీపెట్టి దీనిని పురోగమించి జాయంటు పట్టా సిష్టమును తప్పకుండా తీసివేసి ఏక పట్టాలుగా ఉండే విధానాన్ని అవలంబించడానికి ప్రయత్నిస్తారా? ప్రత్యేకించి ఇదమిద్ధముగా యింతకాలం లోపల one year లోనో two years

లోపలనో స్పష్టముగా యిఁ మీదట జాయంటు పట్టాలు ఉండవు అని నిర్దుష్టమైన విధానంలో ముందుకు వచ్చి తీసుకొని వస్తే తప్పకుండా చాలా మంచి మేజరే తీసుకువచ్చారు, తప్పకుండా ప్రభుత్వాన్ని support చేయడమే కాకుండా ఈ నిర్ణయించాలి. జాయంటు పట్టానిష్టంలో చాలా యిబ్బందులున్నాయి.

20 సంవత్సరాలు, 10 సంవత్సరాల క్రితము చనిపోయినవారి పేర్లు అడంగులలో వుంటాయి. వాటిని సరిచేయడములేదు. బోర్డుస్టాండింగ్ ఆర్డర్సులో వున్నవని మంత్రిగారుచెప్పారు ఏమి వున్నవి, స్టాండింగ్ ఆర్డరు లిని అనుకొంటాను. దాని ప్రకారము తప్పకుండా జాయంటు పట్టాలు విడగొట్టడానికి వీలుంది కాని రైతులు ఉపయోగించు కొనడము లేదని అనుమానాన్ని వారు ప్రకటించారు. రైతులు తప్పకుండా ఉపయోగించుకోడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా అది జరగడము లేనందువల్ల విసుగుపుట్టి అలావుండి పోతున్నారు. జాయింటు పట్టాలవల్ల కలిగే అనేక ఇబ్బందులు దీనిలోచెప్పారు. తక్కావీటుగాలు రావడములేదు. కట్టవలసిన దానికంటె అదనముగా శిస్తు తీసుకొంటున్నారు కట్టినశిస్తు తనపట్టాక్రింద చాలా పడితే శిస్తు మరల కట్టవలసిన బాధ్యత వస్తున్నది. దీనివల్ల అవన్నీ అధిగమించడానికి వీలు అవుతుంది. దీనికిప్రధానమైనది time limit. దీనికి కావలసిన మెషినరీని ఏర్పాటు చేస్తే తప్పలేకపోతే నేతి బీర కాయమాదిరిగా పరిణ మించడం తప్ప ప్రయోజనము వుండదు. Private forests Act, ను pass చేస్తున్నాము అది అమలు జరుగుతోందా – అమలు జరగడం లేదు. అలాగే ఈ రోజున ఈ బిల్లు pass చేసి పడవేసి నందువల్ల జరిగే ఉపయోగములేదు. బోర్డు స్టాండింగ్ ఆర్డర్సు వున్నని రైతులు ఉపయోగించుకొనడం లేదని రైతులపైన నోయడానికి వీలులేదు. రైతులు ప్రయత్నము చేసి చేపి విసుగు పుట్టి నేసారిపోతున్నారన్నమాట. జాయింటు పట్టాలు విడగొట్టివేరేపట్టాలు ఇవ్వాలని fres కట్టి కొలతలు వేసుకొని పంపిస్తే సంవత్సరాల తరబడి పట్టాలురావు. నేను జమాబందీశైములో వెళ్లి పరిశీలించాను. వేలకొలది కాగితాలు గుట్టలు గుట్టలుగా పడివున్నవి. తాలూకా ఆఫీసులో Register కూడ కావడములేదు. దానికి కావలసిన మెషినరీలేదు. జమాబందీ జరిగేటప్పుడు "పట్టాట్రాన్సఫర్స్ గాని, మరొకటిగాని ఇలాంటి కేసులు మీగ్రామాలలోలేవా అంచే లేవు" అని ఒక certificate ద్వారా ఇవ్వడము జరుగుతుంది. Time limit fix చేయాలి కొన్ని అమెండుమెంట్సు పంపించాను. అవి వచ్చినపుడు మాట్లాడడానికి వీలు అవుతుంది. అందువల్ల వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని కొనసాగించాలని మనవి చేస్తున్నాను,

(శ్రీ వి. రాజగోపాలనాయుడు :-అధ్యక్షా, రైతులు ఎన్నో సంవత్సరాలనుంచి కోరుకొంటున్న విషయము ఇది (శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు, ప్రతిభావంతులైన కళా వెంకటరావుగారు ఉన్నప్పుడు వారు తెస్తామని అన్నారు. కాని ఈ ఆదృష్టము ప్రస్తుత రెవెన్యూ మంత్రిగారికి దక్కినది. ఈనాటికైనా తెచ్చినందుకు హృదయపూర్వకముగా అభినందిస్తున్నాను. వారి ఉద్దేశ్యము ఇందులో వచ్చినదా లేదా అనేది నాకు సందేహముగావుంది. అలా ఉన్నట్లయితే a bill to provide for splitting up off అని వ్రాసివుండేది. వారితో ఇంకొక భేదాభిప్రాయము ఉంది. రైతులు అప్లికేషన్సు పెట్టుకోవాలని అంటున్నారు. సర్వే అండ్ సెటిల్‌మెంట్ జరిగినపుడు చిత్తూరు జిల్లాలో 85 వేలమంది రైతులు తమ భూములను పోగొట్టుకొన్నారు. అప్లికేషన్సు పెట్టుకోలేదు. రైతుల మనస్తత్వము తెలుసుకొని చట్టము చేస్తే మంచిది. Time limit లోగా రైతులు అప్లికేషన్సు పెట్టుకోవాలి. అలా పెట్టుకోకపోతే suo moto చేస్తాము అనేది సరియైనదికాదని అభిప్రాయపడుతున్నాను. రైతులు అప్లికేషన్సు పెట్టుకోవాలి అనే నెఱనుతీసివేయడానికి మంత్రిగారు ఒప్పుకొంటే కొంత improve అవుతుందని అనుకొంటాను. రైతులు కోరేవారు ఉంటారు, కోరనివారుఉంటారు. కోరినా, కోరక పోయినా జాయింటు పట్టాలను విడగొడతారా లేదా అనేది ప్రశ్న. విధిగా జాయింటు పట్టాలను విడగొట్టండి. ఏ విధముగా చేయబోతారు అనేది వారి దృష్టిలో వుందేమో అని ముందు లేచాను. కాని వారు చెప్పలేదు. Staff ని నియమించ బోతున్నారా ? లేక survey staff ని వినియోగించ బోతున్నారా ? వినియోగించి నట్లయితే ఏ పద్ధతులలో చేయబోతున్నారనేది చెప్పాలి. ఎలా అమలు చేయబోయేది అసెంబ్లీలో చెబితే సంతోషిస్తాము. రూల్సులో పెడతాము అని చెప్పారు. ఏ విధముగా భాగాలను విడగొట్టాలి అనేది పాలసీ. It must be a policy. ఆ పాలసీ ఆక్టులోనే ఉండాలి. భాగాలను విడగొడతాము అన్నప్పుడు అనుభవాన్ని అనుసరించి విడగొట్ట బోతున్నారా ? లేక వారికివున్న title deed ని అనుసరించి 1/2 భాగము అనో 4 వ భాగము అనో ఇవ్వబోతున్నారా? ఇంతవరకు ఒక నిర్ణయం తీసుకొన్నట్లు లేదని దీనిద్వారా తెలుస్తున్నది. Specific గా ఉండాలి. రూల్సులో పెడతాము అంటే చిక్కులు వస్తాయి. It is a matter of definite policy. ఆ పాలసీని evolve చేయకపోవడం దురదృష్టము. అమెండుమెంటు అయినా తెచ్చి ఈ పాలసీని adopt చేయబోతున్నాము అని స్పష్టముగా చెప్పాలి. ఒకచోట అనుభవాన్ని అనుసరించి మరొకచోట భాగాన్ని అనుసరించిచేస్తే చిక్కులు వస్తాయి. అందువల్ల స్పష్టముగా enunciate చేయాలని కోరుతున్నాను. సర్వే నంబరుకు ఎంత fees తీసుకో

వాలనివుంది. దానినికూడ as may be prescribed అంటున్నారు. It is a very simple thing which can easly be decided bythe Government now itself, సర్వేనంబరుకు రు. 3 లు. యివ్వాలని ఇదివరకు ఉంది. ఇప్పుడుకూడ అలా పెట్టినట్లయితే స్పష్టముగా ఉంటుంది. రూల్సులో తీసుకొనిరావలసిన అవసరంలేదు. పట్టాలు మార్చేదానికి on receipt of such application అని అప్లికేషన్ పెట్టుకోవాలి అంటున్నారు, పట్టాలు మార్చేదానికి split up చేస్తారు. చేసిన తరువాత పట్టాలు మార్చవలసిన బాధ్యత ఎవరిది? ప్రభుత్వానిది. ప్రభుత్వానికి బాధ్యత ఉన్నప్పుడు పట్టాలకోసము ఎందుకు అప్లికేషన్సు పెట్టుకోవాలి? మరల భాగాలు చేసుకొన్నప్పుడు అమ్మినపుడు చిక్కులు వస్తాయి. Pass Books ఇవ్వాలని అడిగాము. మేము అడిగిన పద్ధతిలోలేదు. Receipt లో కొన్ని details ఇచ్చారు. మేము ఇద్దరము భాగాలు చేసుకొని partition deed ప్రకారము కొని ఈ pass book ని registrar వద్దకు తీసుకొనిపోతే అక్కడ ఆ pass book లో నమోదు చేసేటట్లుగావుండి, వెంటనే ఆ extract తహశీలుదారుకు పెడితే పట్టా వెంటనే ట్రాన్సఫర్ చేయడానికి వీలువుంటుంది. నా pass book లో 5 ఎకరాలు ఉంటుంది. ఒక ఎకరము అమ్ముతున్నానుకోండి. That one acre should be reduced from that extent ఇస్తు reduce చేసి వేయాలి. ఆ విధముగా pass books లోనే arrangement పెట్టి transfer ఆయ్యేటట్లుగా సులభమైన పద్ధతి పెడితే వీలవుతుంది. ఆ విధముగా pass books ని revise చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఇ. సుబ్బారావు (కూచనపూడి) :—అధ్యక్షా, రెవెన్యూ మంత్రిగారు ప్రవేశ పెట్టిన splitting of pattas bill చాల ముఖ్యమైనది. Though it appears very small its importance is very great. ఈ బిల్లును ప్రవేశ పెట్టినందుకు మంత్రిగారిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. అయితే ఈ బిల్లులో splitting of pattas అన్నప్పుడు పట్టాలను విడగొట్టేముందు పట్టాలో ఉన్న భూమిని sub divide చేస్తే నే తప్ప ఈ పట్టాను విడగొట్టడానికి వీలులేదు. అందువల్ల సబ్ డివిజన్ చేయాలంటే భూమిని కొలవాలి. ఎంతభూమి వస్తుందో చూడాలి. వాటిని తాలూకా సర్వేయర్స్సుక్ష్మాటిని చేయాలి, జిల్లా సర్వేయర్ శాంక్షన్ చేయాలి. అదిచేస్తే తప్ప గ్రామ ఎక్కౌంట్స్‌లో తాలూకా ఎక్కౌంట్స్‌లో మార్చటానికి వీలులేదు. ఇంత ప్రాసెస్ ఉన్నప్పుడు తేలికగా ఎలా స్లిటవ్ చేస్తారు? తహసిల్దారుకు పిటిషన్ పెడితే చేస్తాడని చెప్పటం జరగనిమాట. తాలూకా ఆఫీసులోని staff ఇది చేయటం

కష్టం. దీనికి special staff వేస్తే తప్ప ఇది వీలుకాదు. పోయినసారి నేను ప్రశ్నల రూపంలో మంత్రిగారి దృష్టికి తెస్తే వారు ఆలోచిస్తామన్నారు. అలా చేయకుండా ఉంటే లోగడ పాస్‌చేసిన ఆబ్కారి చట్టం, లాండ్ రిఫార్మ్స్ చట్టం మాదిరిగానే కాగితాలమీదనే ఉంటుందికాని ఆచరణలో ఏమీ ఉపయోగపడదని ఖచ్చితంగా చెబుతున్నాను. ఈ చట్టంలో సెక్షన్ 8 లో ప్రిస్క్రైబ్డ్ ఫైమ్‌లో కాని, ప్రిస్క్రైబ్డ్ ఫారమ్‌లోగాని ఎప్లయ్ చేయకపోతే తహసీల్దారు యాక్షనుతీసుకొని, నోటీసు జారీచేస్తాడని ఉంది. అటువంటప్పుడు పిటీషన్ పెట్టుకోవలసిన అవసరంలేదు. తాలూకా ఆఫీసునుండి, రిజిస్ట్రారు ఆఫీసునుండి ట్రాన్స్‌ఫర్ ఆఫ్ పట్టాస్ వస్తాయి. తాలూకా ఆఫీసులో వెట్, డ్రై అనే సబ్జెక్ట్స్ అంటే డబ్బు వచ్చేవి, రానివి అని ఉన్నాయి. ట్రాన్స్‌ఫర్ ఆఫ్ పట్టాస్‌కు డబ్బురాదు కనుక అక్కడ ఉన్న గుమాస్తాలు వీటివిషయంలో శ్రద్ధ తీసికోక జమాబందీ సమయంలో తగలేసే పద్ధతి ఉంది. Upto date కాని రిజిష్టరును ఆధారం చేసుకొని తహసీల్దారు నోటీసు ఇస్తే ఎందుకూ పనికిరాకుండాపోతుంది. సరైన రిజిష్ట్రేషను జరిగితే సరిగా పట్టాలు విభజించడం జరుగుతుంది. కనుక transfer of Registry upto date చేస్తేనేతప్ప లేకపోతే తహసీల్దారు notice ఇచ్చే అవకాశం లేకుండా దానిలో provision ఏర్పాటు చేయాలి. Section 4 లో transfer of Registry అప్లికేషను పెట్టుకోడానికి by succession కాని, by sale కాని, gift కాని, partition కాని అని చెప్పారు. Succession అంటేనే వారసత్వం. వారసత్వం వస్తే తప్ప పార్టిషన్ జరుగదు. Succession వచ్చినప్పుడు జాయింట్ పట్టాలక్రిందవస్తుంది. అది హిందూ జాయింట్ ఫామిలీ పట్టాలుగా ఎలా చేస్తున్నాము కనుక section 4 లో succession అనేది ఉండవలసిన అవసరంలేదు. Sale చేసినా, gift అయినా, exchange అయినా రిజిస్టర్ చేస్తేనేతప్ప అమలులోనికిరాదు. రిజిష్టరు చేసినపుడు రిజిస్ట్రారు ఆఫీసునుంచి, తాలూకా ఆఫీసుకు transfer చేయాలని వస్తుంది. కనుక వారు అప్లికేషన్ పెట్టుకోవడం అనవసరం. అప్లికేషన్ లేకుండానే చేయవచ్చు. ఎవరికైనా అన్యాయం జరిగినప్పుడు వారు అప్లికేషన్ పెట్టుకుంటే విచారించడం జరుగుతుంది. ప్రతి అప్లికేషనుకు ఒక రూపాయి చెల్లిస్తేతప్ప తాలూకా ఆఫీసులో రిసీవ్ చేసుకోరు. Transfer జరిగినా, జరగక పోయినా అమ్ముకోవచ్చు, కొనుక్కోవచ్చు అనే ఉద్దేశంతో అప్లికేషను పెట్టవలసిన అవసరంలేదు. పట్టాలు విభజించకపోవటం వల్ల తక్కావీలోను, లాండ్ మార్ట్‌గేజ్ బ్యాంకు వ్యవహారాలలోఆలస్యం జరిగే ప్రమాదంఉంది. ఆ ఇబ్బంది దీనివల్ల పోతుందని అన్నారు. పట్టాలు విభజించడానికి కనీసం 6, 7 మాసాలు పడుతుంది. ఇప్పటికే తహసీల్ ఆఫీసులో పని ఎక్కువగా ఉంటున్నది.

ఇప్పుడే లాడడ్ రెవెన్యూ ఎరియర్స్ ఉంటున్నాయి. ముఖ్యమైన లాండ్ రెవిన్యూ వసూలు చేయని తహసిల్దారు ఆఫీసు ఈ యాక్టును సరిగా అమలు పరుస్తారనే అపోహలో ఉండటం మంచిదికాదు. కనుక దానిని వెంటనే అమలులోకి వచ్చేటట్లు సత్వరం పనులు జరిగేటట్లు ప్రయత్నించాలని కోరుతూ సెలవు తీసికొంటున్నాను.

శ్రీ డి. సీతారామయ్య (మదనపల్లె):—అధ్యక్షా, చాలా సంవత్సరాలనుండి ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం అయితేనేమి, దాని శాఖ అయితే నేమి ఈ శాసన సభలోని ప్రతిపక్ష సభ్యులందరూ అయితేనేమి జాయింట్ పట్టాలను వెంటనే విభజించాలని బ్రహ్మాండమైన ఆందోళన సాగించటం జరిగింది. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ బిల్లును తెచ్చినందుకు సంతోషం. ఈ బిల్లును వెంటనే అమలు జరుపవలసిన అవసరంవుంది. మన రాష్ట్రంలో వర్షాభావంవల్ల తక్కువ పంట పండి కరువు పరిస్థితి ఏర్పడటం జరుగుతూ వుంటుంది. మన రాష్ట్రంలో 14 తాలూకాలు కరువు ప్రాంతాలుగా ప్రభుత్వంచేత గుర్తింపబడ్డాయి. ఆ ప్రాంతాలలో రైతులకు అప్పుదొరకటం కష్టంగా వుంటున్నది. వారికి జాయింట్ పట్టాలు వుండటం వల్ల ఒకరు అప్లికేషను పెట్టుకొంటే రెండోవారు అంగీకరించక పోవటంవల్ల అప్పులు దొరకటంలేదు. అందువల్ల ప్రభుత్వం వెంటనే ఆ ప్రాంతాలకు ఈ చట్ట వర్తింప చేయాలి.

ఇక ఈ జాయింట్ పట్టాలను ఏక పట్టాలుగా మార్చటానికి ఎంత staff కావాలో మంత్రిగారు తమ ఉపన్యాసంలో చెప్పలేదు. ముఖ్యంగా డెప్యూటి తాసిల్దార్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, సర్వేయర్స్ దానికి ప్రత్యేకంగా వుండాలి. ఒక్క తాలూకాకు ఒక్క సర్వేయర్‌ను వేసి మేము చేయగలుగుతున్నామంటే అది సాధ్యమయ్యేదికాదు. కనుక సర్వేయర్స్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లను వేసి కనీసం ఒక తాలూకాకు ఇద్దరు డెప్యూటీ తహసిల్దార్లనైనా వేసి ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని కోరుతున్నాను. సబ్ డివిజన్ చేసేటప్పుడు ప్రభుత్వం కొన్ని సూత్రాలను అనుసరించాలి. దాని గురించి బిల్లులో ఏమీలేదు. మంత్రిగారు చెప్పలేదు. Metes and bounds ప్రకారంగా కొంతమంది అనుభవిస్తున్నారు. ధనవంతులు, భూస్వాములుగా వున్నవారు తమకు అనుకూలంగా చేసుకొన్న ఉదాహరణలు కూడా వున్నాయి. కొన్ని చోట్ల రైతులే న్యాయరీత్యా మీట్స్ అండ్ బౌండ్స్ సక్రమంగా చేసుకొన్న ఉదాహరణలు వున్నాయి. మీట్స్ అండ్ బౌండ్స్‌ను తీసుకొంటారా, భూమి విలువను, నీటి పారుదల సౌకర్యాలు, రోడ్డు సౌకర్యాలు మొదలైన వ్యత్యాసాలను కూడ పరిగణలో పెట్టుకొని సబ్ డివిజన్ జరుపుతారా అనే విషయాల గురించి మంత్రిగారు తెలియ చేయాలని

కోరుతున్నాను. ఇక, కాస్ట్ ఆఫ్ స్ప్లిటింగ్—జాయింట్ పట్టాలను విభజించటానికి కొన్ని ఖర్చులు అవుతాయి. సర్వే రాళ్లు పాతాలి, దానికి ఖర్చు అవుతుంది. సబ్‌డివిజన్ ఫీజ్ అని కొంత వసూలు చేస్తున్నారు. ఆ ఖర్చు అంత వరకే లిమిట్ అయితే బాగుంటుంది. అంతేకాని వియమించే స్టాఫ్ ఖర్చు కూడ రైతులు మీద పడేటట్లు వేస్తే అదొక ప్రత్యేక పన్నుగా వుంటుంది కనుక స్టాఫ్‌కు అయ్యే ఖర్చు వేయకుండా సబ్‌డివిజన్ ఫీజ్, రాళ్ల ఖర్చు మాత్రం వేయాలని మనవి చేస్తున్నాను. ట్రాన్స్‌ఫర్ అయినవి రికార్డు కాని పట్టాలు చాలా వున్నాయి. కరణాలకు ట్రాన్స్‌ఫర్‌కు అప్లికేషన్ పెట్టుకొంచే తహసిల్దారు వాటిని పూర్తి చేయకుండా, కరణాలకుపంపకుండా తాలూకా ఆఫీసులోనే వున్న ఉదాహరణలు వున్నాయి. రిజిష్టరులో నమోదు చేయకుండా పడివున్న వేల కొలది వున్న వాటిని వెంటనే రిజిష్టరు చేయించాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—అధ్యక్షా, ఇది ఎందుకు తెచ్చారో చెప్ప వలసిందని ఇందాక ఎందుకు అడిగానంటే ఇది చాదాపు 15 సంవత్సరాల నుండి జరుగుతున్న ఆందోళన. యాక్టు లేవందువల్ల ఇంతవరకు జాయింట్ పట్టాలు విడిపోలేదని అనుకోటానికి వీలులేదు. వున్న పొవిజన్‌ను ఇంప్లిమెంట్ చేయకుండా ప్రభుత్వం అశ్రద్ధ చేయటం వల్లనే ఇది జరిగిందనేది ప్రధానము. రెండవది జాయింట్ పట్టాలు విభజించటం అంటే రైతులకు పెద్ద బెడద వదిలినట్లు. గ్రామోద్యోగులు, ఆఫీసర్లు లంచం తీసుకొనటానికి, తీసుకొన్నదానినుండి తప్పించుకోటానికి ఆధారం జాయింట్ పట్టాలవల్ల వస్తోంది. జాయింట్ పట్టాలు గలవారినుండి ఒక్కొక్కరి దగ్గరనుండి లాండ్ రెవెన్యూ వసూలు చేసి ఏ ఒక్కరిచో రసీదు ఇచ్చి మిగిలినవారికి కూడా ఇచ్చామంటూ చెప్పి ఇవ్వకుండా ండే చిక్కు జాయింట్ పట్టాలలో వుంది. అది ఎడ్మినిస్ట్రేటివ్ సైడ్. ఇక రైతుకు వున్న చిక్కు 20 ఎకరాల పొలంలో కొంత ఎవరైనా కొనుక్కొంచే అది ఏ వైపో తెలియదు. అది చెప్పండని ప్రభుత్వాన్ని అడిగితే మాకు స్టాఫ్ లేదు, సర్వేపార్టీ వస్తే కాని వీల్లేదని అంటారు. నలుగురూ ఒప్పుకొంచేకాని ఏ భాగమో నిర్ణయించటానికి వీల్లేని పరిస్థితి వుంది. ప్రభుత్వం చేస్తున్న అలసత్వం అక్కడే వుంది. ఇలా సంవత్సరాల కొలదీ పడేసి వుంచినవి వున్నాయి.

ఇదివరకు కొలతలు తేలలేదు అన్నారు. కొలతలు సర్వేయరు చేస్తారు. దానికి ఇదివరకు ఎంతో డబ్బు వసూలు చేసేవారు. అలాగే వసూలు చేయాలి. Measuresకు0-8-0తో ఉండేది. 8 measures కంచే ఎక్కువ ఉండవు. Treasury

లో డబ్బు కడితే measurement చేసేపద్ధతి ఉండాలి. దీనిలో vested interests చాలా ఉన్నాయి. కొత్తగా పొలంకొనుక్కొనే వాడికి ఇబ్బంది అవుతుంది. పొలము కొనుక్కొన్నా సరైన ఫలితం పొందలేకుండా ఉన్నాడు. ఇదివరకు ఉన్న చిక్కులను తొలగిస్తామంటున్నారు. చాల సంతోషం. ప్రభుత్వం officers కు ఈ సంవత్సరం ఇన్ని పూర్తిచేయాలని directive పంపించాలి. మనం అనేక శాసనాలు pass చేస్తున్నాము. వాటిని అమలు జరిపే బాధ్యత తహశీలుదారు మీద పెడుతున్నాము. Tenancy Act, క్రింద పెట్టిన petitions 8 సంవత్సరాలనుంచి decide చేయకుండా ఉన్నవి. వాటికి సంబంధించిన మనిషి మదుపు పెడితే రెండు రోజుల లో పరిష్కార మవుతాయి. దీనిని గురించి నేను question పంపించాను. ఇంత వరకు సమాధానంలేదు. అందువల్ల మనం pass చేసిన Act ను అమలులో పెట్టడానికి శ్రద్ధచూపాలి. కొలతకు ఇంత అని చెప్పి దానిని deposit చేయమనండి. వాళ్లు treasury లో deposit చేస్తారు. Survey Staff ను ఎక్కువ చేయాలి. తక్కువగా ఉన్నందువల్ల demarcate చేయడానికి delay అవుతున్నది. survey staff ను strengthen చేయండి. తహశీల్‌దారు overbuarderd గా ఉన్నాడు. అందువల్ల ఒక Deputy Tahsildar ను వేయండి. ఆయన Routine matters కు చూస్తాడు. ముఖ్యమైనటువంటి విషయాలు Tahsildar చూస్తాడు. ఒక plan గా తీసుకొని 2 సంవత్సరాలలో పూర్తి చేయాలనే దానిని చేస్తే implement అవుతుంది. దీనిని ప్రభుత్వం ఆలోచించాలని చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

(శ్రీ వి. వి. రమణ:—అధ్యక్ష Splitting of pattas చట్టం రావడం సంతోషదాయకం. అయితే రైతుపై పెచ్చుభారం పడకూడదని మనవి చేస్తున్నాను. ముఖ్యంగా ఇక్కడ. The cos's incurred by the Government in connection with the sub-division shall be determined and recovered in the manner prescribed from the pattadars concerned. అనిఉంది. ఇప్పుడు survey settlement జరిగినప్పుడు ఏ విధంగా అయితే crops అని recover చేశారో అదే పద్ధతిలో చేస్తున్నారనే అనుమానం ఈ sentenceను బట్టి తెలుస్తుంది. ఇది చాలాభారంగా ఉంటుంది. ఇప్పుడు sub-divisionకు ఏ పద్ధతులున్నాయో అన్నీ అనుసరించాలి. ఈ పట్టాలను split చేసేటప్పుడు పట్టాలను నమోదుచేసేటప్పుడు ప్రభుత్వానికి కట్టే డబ్బే కాకుండా దానికి మించి 4,5 రెట్లు లంచాలుగా చెల్లించ వలసి వస్తున్నది. survey settlementలో జరిగిన లోపాలనుకూడ ప్రభుత్వ దృష్టికి తీసుకొని వచ్చివాము. వాటిని సరిచేయడానికి కొంత staffను వేశారు. కాని ఈవాటివరకు

కూడ అవిసరిచేయబడలేదు. కొంతమంది Deputy Tahsildarsను వేశారు. వారు ఇంతవరకు తీసుకున్నచర్యలేదు. వారి posts Cancel అయిపోతాయి జరిగినపని ఏమీలేదు. ఈ విషయంలో శ్రద్ధతీసుకోవాలి. శాసనాన్ని సరిగా అమలు చేయించాలి. ఈ నాటికికూడా గ్రామాలలో 10 (1) registers లో ఎవరైతే శిస్తులు కడుతున్నారో వారి పేర్లు సరిగా ఉండడంలేదు ఎవరికైతే land మీద హక్కు ఉన్నదో వాళ్ల పేర పట్టాలు నమోదు చేసేటట్లు అర్థర్సుపాస్ చేయాలి. ఈనాడు కూడ వెనుక బడినటువంటి గ్రామాలలో ఎవరైతే శిస్తులు కడుతున్నారో వాళ్లే కరణాలకు, మునసబులకు కట్టడంలేదు. ఆ కుటుంబంలో పెద్దలేక ఆ ముఠాలో పెద్దకు వాళ్లందరు ఈయడం, ఆయిన పేరున రశీదు ఇస్తున్న పరిస్థితి ఉంది. అటు వంటి సందర్భాలలో ఈ split చేసేటప్పుడు చాలా ప్రమాదాలకు గురి కావలసి వస్తుంది. కొన్ని ఈ నాం గ్రామాలలో రైతుల పేర పట్టాలు నమోదుకాకుండా ఉన్నాయి. ప్రభుత్వదృష్టికి తెచ్చిన సంఘటనలున్నాయి. Tribunals లో Courts లో ఈ నాటికి దావాలున్నాయి. వాటిని దృష్టిలో ఉంచుకొని ఎవరైతే భూమిని అనుభవిస్తున్నారో వారిపేరున పట్టాలు నమోదు అయ్యేటట్లు చూడాలి. తగినంత staffను వేయాలి. Statement of objects and reasons. It has also been decided that no person shall hereafter be registered in the revenue records as a joint pattadar.లో అని ఉంది మంచిదే. కొన్ని instances ఉన్నాయి. ఇద్దరు ముగ్గురు కలిసి ఒక దగ్గర భూమి కొంటారు. వాళ్లు సమిష్టగా ఉంటే పరవాలేదు. వాళ్లు విడిపోయే పరిస్థితివచ్చినప్పుడు తప్పని సరిగా separate పట్టా ఉండాలి. jointగా కొన్నప్పుడు, joint క్రయచిటీ ఉన్నప్పుడు ఒకరి పేరనో, ఇద్దరి పేరనో register చేస్తారు. వాళ్లు jointగా ఉండదలిస్తే అంతవరకు ఆలా ఉండడానికి అవకాశం కలుగ జేయాలి.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :—ఈ బిల్లుయొక్క ముఖ్యోద్దేశాలు ఇదివరకే మనవిచేశారు. ఈ బిల్లు తప్పకుండా అవసరమని గౌరవసభ్యులుకూడా సెలవిచ్చారు. అయితే 1, 2 suggestions చేసినారు. దీని implementation ఏవిధంగా చేయబోతున్నారు, దానికి కావలసిన staff ఏర్పాటుచేస్తారా, డబ్బు ఏ విధంగా collect చేస్తారు, మరి రైతులు applications పెట్టుకోవలసిన అవసరం ఏమి ఉన్నది ? Suo motto గా చేస్తే బాగుంటుంది అనికూడా చెప్పారు. ఈ విషయాలన్నీ clause by clause వచ్చినప్పుడు మనము వివరంగా చూసుకోడానికి అవకాశం ఉంటుంది. కాని ముఖ్యంగా applications అవసరం లేకుండా suo motto గా చేస్తే బాగుంటుందని చెపుతున్నారు. ఆ amendment వచ్చినప్పుడు

దానిని నేను అంగీకరించటానికి సిద్ధంగా ఉన్నాను. అయితే ఇదివరకు యీ sub division of joint pattas ఆంధ్ర area లో ప్రత్యేకంగా చేయడానికి 15—6—59 నే 90 lakhs మాత్రం దీనికి sanction చేయటం జరిగింది. కనుక డబ్బు కేటాయింపులోగాని, లేక సిబ్బంది ఏర్పాటు చేయటంలోగాని ప్రభుత్వం దాంట్లో ఏమీ అలస్యం చేయదని నేను మనవి చేస్తున్నాను. ముఖ్యంగా ఆ figures ఉన్నాయి. దాదాపు 26 1/2 lakhs కు పైన joint pattas ఉన్నాయి. ఆంధ్ర, తెలంగాణాలో కలసి కనుక ఏ తాలూకాలో ఎంత సిబ్బంది అవసరమో, survey staff ఎంత అవసరము అనేది దృష్టిలో పెట్టుకొని ఆ విధంగా సిబ్బంది ఏర్పాటు చేయటం జరుగుతుంది. ఇదిగాక, ఎన్ని సంవత్సరాలు పడుతుందనేటటు వంటి ఆపోహ : డినారు గనుక ఆ figures, ఆ extent ఏదైతే ఉన్నదో దానిని అనుసరించి అయా తాలూకాలకు ఆ విధంగా targets ఏర్పాటుచేసి సిబ్బందిని ఆ విధంగా ఏర్పాటుచేసి దీనిని సవరించడానికి ప్రయత్నం చేయడం జరుగుతుంది. దాంట్లో ఏమీ జాప్యం జరగదని నేను మనవిచేస్తున్నాను.

Mr. Speaker :— The question is :

"That the Andhra Pradesh Splitting up of Joint Pattas Bill, 1964, be read a first time".

The motion was adopted.

Sri N. Ramachandra Reddy :— Sir, I beg to move :

"That the Andhra Pradesh Splitting up of Joint Pattas Bill, 1964, be read a second time".

Mr. Speaker :— Motion moved. (Pause)

The question is :

"That the Andhra Pradesh Splitting up of Joint Pattas Bill, 1964, be read a second time".

The motion was adopted.

Clause 3.

Mr. Speaker :— Clause 2.

Sri P. Rajagopal Naidu: Let us begin with Clause 3, Sir.

Mr. Speaker :— All right.

Mr. Speaker :— There are 9 amendments given notice of by members. The amendments may be moved now.

Sri D. Seetharamaiah :— Sir, I beg to move :

"In sub-clause (2) of Clause 3, for the words 'within such time' substitute the words 'at any time after the commencement of this Act'."

Mr. Speaker :— Amendment moved.

Sri A P. Vajravelu Chetty :— Sir, I beg to move :

"In sub-clause (2) of clause 3 for the words 'Every joint pattadar shall' substitute the words 'any one or more of the joint pattadars may'."

Mr. Speaker:— Amendment moved.

Sri A. P. Vajravelu Chetty :—Sir, I beg to move.

"In line 4 of sub-clause (3) of clause 3 for the words 'on the joint pattadars' substitute the words 'on every joint patta dar'."

Mr. Speaker:— Amendment moved

Sri A. P. Vajravelu Chetty:— Sir, I beg to move :

"In line 10 of sub-clause (3) of clause 3 after the word 'sub-divided' insert the words 'giving due consideration to the extent, nature of soil, proximity to roads and irrigation sources, and any other holdings, jointly held by the same set of joint pattadars'.»

Mr. Speaker:— Amendment moved.

Sri Poola Subbaiah:— Sir, I beg to move :

"Delete the last sentence in sub-clause (3) of clause 3, viz., the cost incurred.. ..... pattadars concerned».

Mr. Speaker:— Amendment moved.

Sri Vavilala Gopalakrishnayya :—Sir, I beg to move :

"For the last sentence in sub-clause (3) of clause 3 substitute the following :—

'For every sub-division of the patta only fifty paise will be collected from the pattadar'."

Mr. Speaker :— Amendment moved.

Sri A. P. Vajravelu Chetty :— Sir, I beg to move :

"In line 13 of sub-clause (3) of clause 3 after the word 'sub-division' insert the words 'and formation of boundaries."

"In line 14 of sub-clause (3) of clause 3 for the words 'the manner prescribed' substitute the words 'in proportion to their respective shares.".

"Add the following as sub-clause (5) of clause 3 :—

'The procedure laid down in sub section (3) supra shall apply whenever a Hindu joint family applies for or gets partitioned".

Mr. Speaker :— Amendments moved.

Sri P. Rajagopal Naidu :— The hon. Minister said he is moving some amendment.

Sri N. Ramchandra Reddy :— Sir, I beg to move :

"In sub-clause (2), for the words "apply to the Tahsildar within such time and such manner as may be prescribed" substitute the words 'be entitled'.

Mr. Speaker :— Amendment moved. Once the amendment is moved, all other consequential amendments will follow.

Sri Tenneti Viswanatham :— Please read out the sub-clause (2) as proposed to be amended.

Sri N. Ramachandra Reddy:— "Every joint pattadar shall be entitled for the grant of a separate patta to him in respect of his share of land in the joint holding".

(శ్రీ తెన్నేటి విశ్వనాధం:—దానికి time లేదా ?

(శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :—Time ఎందుకండి applications తీసుకొనడ మనేది లేదుకదా. ఇప్పుడది తీసివేస్తున్నాముంచా ! ఇప్పుడు suo motto గా అని అంటున్నాము.

(శ్రీ తెన్నేటి విశ్వనాధం :—He is entitled to the grant అని ప్రాస్తున్నారు. ఆ grant కు ఏమైనా time limit ఉన్నదా ?

(శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :—దానికి time limit ఎట్లా పెడతాము ? We will take immediate action and issue instructions.

(శ్రీ తెన్నేటి విశ్వనాధం:—ఇన్నాళ్ళూ complaints కూడా...

(శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :—కాదండి. ఈ Act force లోకి రాగానే. necessary action will be taken.

(శ్రీ తెన్నేటి విశ్వనాధం:—ఆ section లోనే "He shall be entitled to be granted" అంటే within how many months of the application.

